# Telugu Jyothi

A Literary Magazine from
The Telugu Fine Arts Society Inc.

# తెలుగు జ్యోతి

తెలుగు కళా సమితి వారి
సారస్వత పత్రిక





**Visit TFAS Home Page http://www.tfas.net January – February 2006**



**Telugu Fine Arts Society (TFAS)**
**c/o Dr. Ramakrishna Seethala**
**17 West Kincaid Drive**
**Princeton Junction, NJ 08550**



PRSRT STD
US Postage PAID
Permit# 1766
New Brunswick, NJ
08901



**Return Service Requested**

# Stone & Tile Outlet

## Warehouse Outlet - Factory Direct to You

| | | |
|---|---|---|
| **Granite** | **Marble** | **Porcelain** |
| **Slate** | **Ceramic** | **Onyx** |
| **Travertine** | **Tumbled Stones** | **Jerusalem Gold** |

Large Inventory of Slabs and Tiles 50,000 sq.ft Warehouse

2,000 sq. ft. Showroom 100's of colors & styles

In-House Designers Free Estimates Complete Expert Installations

*Also Available*
*Natural Stone-look Porcelains at a fraction of Natural Stone Prices*

Kitchen Countertops Vanities Fireplaces

**OPEN SATURDAY 10:00am to 2:00pm**

Easy access from NJ Tpke, Routes 1, 27, 18, 130 & 287

**475 Jersey Ave**
**New Brunswick, NJ 08901**

Phone: 732-828-0100
Fax: 732-828-6162
**E-mail: sales@stoneandtileoutlet.com**
**www.stoneandtileoutlet.com**

*Your one-stop shop for all of your Natural Stone, Porcelain, and Ceramic Tile floor & wall needs at warehouse outlet prices.*

# తెలుగు కళా సమితి

## The Telugu Fine Arts Society, Inc

(A tax exempt and not for profit corporation)

17 West Kincaid Drive, Princeton Junction, NJ 08550

# తెలుగు జ్యోతి

సంపుటి : 23 సంచిక : 1

జనవరి - ఫిబ్రవరి 2006



**Board of Trustees 2004 & 2005**

**President**
*Dr. Ramakrishna Seethala*
17 West Kincaid Drive
Princeton Junction, NJ 08550
(609) 936- 9195
president@tfas.net

**Vice-President**
*Dr. Premanand Nandiwada*
15 Mocking Bird Ave.
Colts Neck, NJ 07722
(732) 683-0827
vicepresident@tfas.net

**Secretary**
*Dr. Sunita Kanumury*
10 Bluebird Court
Randolph, NJ 07869
(973) 366-7705
secretary@tfas.net

**Treasurer**
*Dr. Rathnam Chaguturu*
3 Edith Court
Princeton Junction, NJ 08550
(609) 275-9521
treasurer@tfas.net

**Annual Events**
*Dr. Janani Krishna*
(732) 957-0404
jananikrishna@comcast.net

**Youth Services**
*Mrs. Madhavi Vemuri*
(732) 251-4983
vemurisr@aol.com

**Membership Services**
*Mr. Pingali Subba Rao*
(973) 635-2467
membership@tfas.net

**IT Services**
*Mrs. Manju Bhargava*
(973) 983-0596
info@tfas.net

**Community Affairs & Special Projects**
*Mr. Sudhakar Rayapudi*
(973) 208-8957
projects@tfas.net

**Advisor**
*Mr. Dama Venkaiah*
P:(718) 762-7173
F: (732) 886-7007
vdama@aol.com

**Founder Editor:**
**Late Kidambi Raghunath**



**Editor: Murty P. Bhavaraju**, bhavaraju@optonline.net, Ph: (908) 252-9434

Mail articles to: 231 Marcia Way, Bridgewater, NJ 08807.
**Associate Editors:** Mr. Anantha Sudhaker Uppala-Production Support; Mrs. Radha Kasinadhuni-Essays & Community News; Syamala Dasika-Stories; Viadehi Sasidhar-Poems
**Editorial Committee:** Dr. Ramakrishna Seethala, Mrs. Manju Bhargava, Dr. Prasad Chodavarapu, Mr. Diwakar Peri, Dr.Pemmaraju Venugopala Rao.


## మా మాట

తె.క.స. సభ్యులకు -- ఆలస్యంగా -- నూతన సంవత్సరం - సంక్రాంతి శుభాకాంక్షలు -- ఉగాదికి కూడా -- వచ్చే సంచిక మీకు చేరేసరికి ఉగాది దాటిపోతుందిగా!

రెండు నెలలకు ఒక తెలుగు జ్యోతి సంచిక వలన మీరు పంపిన రచనలను ప్రచురించడానికి నెలలు పడుతోంది -- రచయితలు అర్థం చేసుకుంటారని ఆశిస్తున్నాము. కొమరవోలు సరోజ, మాలతి కందూర్, సాయిలక్ష్మి, ఇందిర మాలెంపాటి, పరిణం దంపతులు, బి.వి.ఎస్.ఎస్. లక్ష్మి, వడ్లమాని కార్తీక్, రాధిక నోరి పంపిన కథలు, నారాయణ స్వామి, శాంతి శారదాపూర్ణ, ఎస్.వి. రామారావు పంపిన గేయాలు టైపు చేయడం జరిగాక ముందు, ముందు సంచికలలో వస్తాయి.

ఈలోపులో, తరచు రాస్తూండే చల్లాసత్యవతి, రాధికా శాస్త్రి, జి.వి.ర్.కె.శర్మ, విన్నకోట రవిశంకర్, గవరసాన సత్యనారాయణ, చలపతిశర్మ, కిషోర్ ధారా, గోపాల్ నేమాన, సుదర్శన్ రాజ్, తమ్మినేని యదుకుల భూషన్, సుప్రభ, బేతనపల్లి బోస్, విస్సావఝ్ఝుల, శాంతికుమార్, మస్తాన్‌రెడ్డి, ఉప్పల అనంతసుధాకర్, పెమ్మరాజు వేణుగోపాల రావు, వంగూరి చిట్టెన్ రాజు, వేమూరి వేంకటేశ్వర రావు, పూడిపెద్ది శేషు శర్మ, తమ్మర శేషగిరిరావు, మార్తి రామకృష్ణ శాస్త్రి, రమ మోకిరాల, రమ్యరావు, అయ్యగారి లలితాంబ (సారీ, కొన్ని పేర్లు మరచి ఉండొచ్చు), ఇక మా ఆస్థాన రచయితలు వేమూరి రామనాథం, యేలూరిపాటి ఆంజనేయ శర్మ, శ్యామల దశిక, రాధ కాశీనాధుని, వైదేహి శశిధర్ రాయడం ఆపకండి!

అడగకుండానే తెలుగు జ్యోతికి అని విరాళం పంపించిన నారుమంచి రాధగారికి ధన్యవాదాలు.

-- భావరాజు మూర్తి.

## విషయ సూచిక


| | |
|---|---|
| మామాట -- | 3 |
| From the President -- | 5 |
| ఆనవాళ్ళు - నారాయణ స్వామి | 7 |
| మెఱుపులు: -- వేమూరి వేంకట రామనాధం | 9 |
| శ్రీవారు-ఎక్సర్ సైజ్ - శ్యామల దశిక | 12 |
| బొమ్మలకొలువు - చల్లా సత్యవతి | 15 |
| పగిలినబొమ్మలు - బి.వి.ఎస్.ఎస్. లక్ష్మి | 18 |
| వంట-వార్పు - పరిణం లక్ష్మిరావు | 20 |
| మిట్టపల్లాలు -కాశీనాధుని రాధ | 22 |
| The Photograph | 25 |
| సంక్రాతి - వైదేహి శశిధర్ | 28 |
| శివోహం - యేలూరిపాటి ఆంజనేయశర్మ | 29 |
| పురాణాల్లోపిట్టకథలు - కాశీనాధుని రాధ | 31 |
| Membership - | 31 |
| పోతనభాగవతంలో..2 - శాంతి శారదా పూర్ణ | 34 |


**ముఖచిత్రం:**

**రత్న శీతాల**


**ADVERTISEMENT DONATIONS**: Inside Full page: $300, Half page: $180 Quarter Page: $100 per year. For cover ads please call the editor. Our year starts in January and we usually prorate the ads thru December

The articles published and the views expressed are those of the of the authors only and not necessarily reflect the opinions of either the editors or TFAS

# *LIVINGSTON PEDIATRICS*



Health care needs of *infants, children and adolescents*
Your child's health needs are served quickly and appropriately

***RAMALAKSHMI YERRAMILLI, M.D., F.A.A.P***
**BOARD CERTIFIED IN PEDIATRICS (female doctor)**

**Providing specialized pediatric personal care for over 20 years**

***Affiliated with***

**ST. PETER'S UNIVERSITY HOSPITAL**
**ROBERT WOOD JOHNSON UNIVERSITY HOSPITAL**

***We Welcome New Patients***
***Evening, Daytime and Weekend hours available***

*345 Livingston Avenue*
*New Brunswick, NJ 08901*
*732-246-7171*
***www.livingstonpediatrics.com***

***Over 20 health care insurance plans accepted***
***Fully modernized office with the state of art diagnostic equipment***

***Multi lingual staff***
***(Telugu, Hindi, Gujarati, Spanish)***

## From The President .......

తెలుగు కళాసమితి సభ్యులకు నమస్కారములు.

అందరికీ నా తరఫున, మా కార్యవర్గం తరఫున నూతన సంవత్సర శుభాకాంక్షలు మరియు సంక్రాంతి శుభాకాంక్షలు. అందరికి శుభములు కలగాలని కోరుతున్నాము. ఈ వింటర్ అంత చలిగా లేక పోవడంవల్ల పెరుగుతున్న oil ధరలనుంచి కొంచెం relief వచ్చింది. మిగిలిన వింటర్ సీజన్ యిలాగే వుంటుందని ఆశిద్దాము.

**పంక్రాంతి పంబరాలు** బాలబాలికల ప్రొగ్రాంగా అదివారం జనవరి 15, 2006 మధ్యాహ్నంన బ్రిడ్జివాటర్ వేంకటేశ్వర దేవాలయం అడిటోరియంలో చాలా విజయవంతముగా జరిగినవి. వంద మందికి పైగా బాల బాలికలు నృత్య గాన ప్రదర్శనలలో, వివిధపోటీలలో పాల్గొన్నారు. రెండు వందలమందికి పైగా ఈకార్యక్రమానికి హాజరయ్యారు. పన్నెండుమంది లైఫ్ మెంబర్లు అవగా, ఐదుగురు Annual మెంబర్లు అయ్యారు. కార్యక్రమం అయిన తరువాత విందు భోజనంతో ప్రొగ్రాం ముగిసింది. **సంగీత మూర్తి త్రయం ఉత్సావాలు** శనివారం, మార్చి 18, 2006 న బ్రిడ్జివాటర్ వేంకటేశ్వర దేవాలయం అడిటోరియంలో ప్రొద్దుట 8 నుంచి సాయింత్రం 5 వరకు జరుగనున్నది. ఇందులో పాల్గొనదలచుకున్న వారందరు TFAS Web లో వున్న ఫారం పూర్తి చేసి సకాలంలో పంపవలెను.

**ఈ ఉగాది కార్యక్రమంకి** గాన, నృత్య, కామిడీ స్కిట్లలో కాంపిటీషన్లు జరపబోతున్నాము. ఈ కార్యక్రమాల వివరాలు, కార్యక్రమం లో పాల్గొనాలని అనుకునే ఉత్సాహపరులకు పార్టిస్పేషన్ ఫారం వెబ్ (tfas.net) లో వుంటుంది. సకాలంలో ఫారం పూర్తిచేసి president@tfas.net కు పంపవలెను.

మా కార్యవర్గం తె.క.స. భాధ్యత తీసుకొని వచ్చే ఏప్రిల్ నెలకు రెండు ఏళ్ళు అవుతుంది. అంటే, క్రొత్త కార్యవర్గంను ఎన్నుకొనే టైం అన్నమాట. నామినేషన్ కమిటి క్రొత్త ఎన్నికల తేదీలు ప్రకటించారు. వివరాలకు తె.క.స. వెబ్ లో చూడండి. ఉత్సాహమున్న, అర్హులైన మెంబర్లు నామినేషన్ ఫారం పూర్తిచేసి నామినేటింగ్ కమిటీకి పంపవలెను. ట్రస్టీ జాబ్ వాలంటీరు పొజిషన్, మరియు బాధ్యలతో కూడినది. ఏ ట్రస్టీకైనా ఎక్కువ ఫ్రీటైం లేక బాధ్యతలు సరిగ్గా చేయలేకపోతే మిగతా ట్రస్టీలపై భారం ఎక్కువ అవుతుంది. మీకు వృత్తి పరంగా టైం వుండి, ఆరోగ్యం బాగుండి, పిల్లల బాధ్యతలు పూర్తిఅయి వాలంటీరు వర్క్ చెయ్యడం యింటరష్టు వుంటే అప్పుడు ట్రస్టీగా తె.క.స. కి సరైన సేవ చేయుగల్గుతారు.

తెలుగు జ్యోతి పత్రికకు మీ స్వీయరచనలు, గేయాలు, జోకులు, కార్టున్లు పంపి సపోర్ట్ చేస్తారని అశిస్తున్నాను. మీ తెలుగు రచనలు మీరే టైపు చేసిపంపితే పత్రిక సంపాదకులకు చాలా వీలుగా వుంటుంది.

నూతన సంవత్సర మరియు సంక్రాంతి శుభాకాంక్షలతో,

మీ మిత్రుడు, - **రామకృష్ణ శీతాల**

## Sankranthi Celebrations

Telugu Fine Arts Society, New Jersey celebrated Sankranthi on January 15, 2006 at Sri Venkateswara Temple, Bridgewater, from 3.30 to 8.00 PM. Sankranthi function is a program where participation is reserved exclusively for Telugu children and students of Telugu teachers to create interest in them to learn Telugu culture and arts and give them exposure and experience on the stage. Their participation helps them to become the ambassadors of our culture and rich heritage and role models for the fellow Telugu youth to emulate.

More than 100 children participated in music, dance, play and competitions. Some of the highlights of the program are: 'Bhakta Dhruva' play by students of Bridgewater Temple Telugu School with nice costumes and sceneries under the direction of Radha Kasinadhuni. Jattiswaram a spectacular Kuchipudi dance was performed by Hanish, Manish and Anvesh students of Siddhendra Kuchipudi Art Academy and beautifully choreographed by Swathi Gundapuneedi. Bhargavi Ammu student of Kalanjali School of Dance performed an excellent Bharatanatyam dance 'Bho Shambo'. All the participant children were given participation trophies by the TFAS Secretary Sunita Kanumury.

Concurrently, Telugu poem recitation, Telugu passage reading and Telugu elocution on 'Naaku Nacchina Vyakti' competitions were conducted and the winners were awarded 'Gift Certificates' sponsored by Kasinadhuni foundation. Also, Rangoli, Poster presentations, and Fancy dress competitions winners were conducted and the winners were awarded Gift Certificates sponsored by Avinash Anand of New York Life and presented by the TFAS Treasurer Rathnam Chaguturu. The competition in various categories was fierce, with 1st, 2nd and 3rd place prizes in each category. However, we consider all of the participants as winners for their willingness to compete, and for the learning experiences they have gained.

Our thanks go to Gayathri Oruganti, Alekhya Uppala, Madhavi Kasinadhuni, Deepti Mikklineni, and stage coordinator Manju Bhargava for a wonderful job they all did as MCs. Thanks to Yesu Das for providing the audio system for the program. Thanks also to all the annapoornas Ratna Seethala, Manju Bhargava, Rama Manne, Sujatha Chaguturu, Jaya Rayapudi, and Madhavi Polepalli for preparing delicious snacks and the dinner items. Ratna Seethala, Rama Manne, Indira Yalamanchi, and Suseela Gajula did a terrific job in the kitchen in preparing the dinner boxes ready. Sujatha Chaguturu, Suseela Gajula and Mohan Bhargava did a superb job at the Registration Desk. They recruited 17 new members... a record membership drive!

# ESTHETIC DENTAL CARE

*General, Cosmetic and Implant Dentistry*

**RAJEEV K. UPADYA, DMD**

***Dedicated to Preventive and Comprehensive Restorative Treatment***
***With a Personalized Touch***

**Columbia Commons, Suite 107**
**256 Columbia Turnpike**
**Florham Park, NJ 07932**
**(973) 822-1200**

***Featuring the Latest in Technology and Techniques***

**Srinivas S. Vasireddi M.D., FACP**
**Diplomate American Board of Gastroenterology**
*Affiliated with Robert-Wood Johnson University Hospital,*
*JFK, RBMC (Old Bridge) &Bayshore Hospital*

**SPECIALIZED IN ALL**
**DIGESTIVE SYSTEM AND LIVER DISORDERS**

**Reliable Care From A Name You Can Trust**
Offering State-Of-The-Art On Site Testing

***Capsule (Camera-Pill) Endoscopy***
**Breath Tests for Lactose Intolerance & Bacterial Infections**
***Breath Tests for Ulcer Bacteria (H.Pylori)***
***Wireless Heartburn Monitoring; Gastroscopy and Colonoscopy***

**CONVENIENT HOURS DAILY**
**MONDAY - FRIDAY : 9 TO 6 PM**
**WE PARTICIPATE IN ALL PLANS**
**Web: WWW.mydoctor.com/vasireddi**
**SERVING MIDDLESEX & MONMOUTH COUNTIES**

**Tel: 732-888-4800**
**Fax: 732-888-4779**
**668 N. Beers Street, Ste. 101**
**Holmdel, NJ 07733**
**(Ext 117 off GSP)**

**Tel: 732-205-9886**
**FAX: 732-205-9887**
**Bridgepointe, Bldg. D**
**205 bridge street**
**Metuchen, NJ 08840**
**(Exit 2A off 287)**

**Sankranthi Program Income & Expenses**

| | |
|---|---|
| Tickets Issued | 184 |
| Participant/Children (under 5 Yrs tickets ) issued | 150 |
| New Members: Life<br>Annual | 12<br>5 |
| Income | Amount ($) |
| Collections at the Door | 1600.00 |
| Donation (Radha Kasinadhuni) | 500.00 |
| Donation (Avinash Anand) | 300.00 |
| Donation (Sunita Kanumury) | 154.00 |
| Donation (Satyaveni Rao) | 500.00 |
| Donation (Aloha) | 100.00 |
| Total Income | $3154.00 |
| Expenses | |
| Auditorium (Hall Rental,) | $360.00 |
| Pulihora+Snacks+Drinks | $369.00 |
| Miscellaneous (supplies, plates, water) | $93.80 |
| Trophies for Participants | $102.00 |
| Prizes | $660.00 |
| Total Expenses | $1584.80 |
| Net Income (Income - Expenses) | $1569.20 |
| TFAS thanks Radha Kasinadhuni, Satyaveni Rao, Avinash Anand, and Sunita Kanumury for their generous donations, and all the 'annapoornas' for providing the delicious dinner. | |

**Sankranthi Competitions held on 1-15-2006**

The competitions were impartial, fair and each event was judged by 3 independent judges. Thanks to all the judges for a job well done. The participant Kids were wonderful and the competition in all the events was neck to neck and very close. The winners were awarded Cash Prizes. Passage Reading and Poem Recitation and Elocution prizes were sponsored by Kasinadhuni Foundation and other competition prizes were sponsored by Avinash Anand of NY Life. Congratulations to all the winners and all the participants.

**Winners of the Competitions**

***Passage Reading***: 5-10 yrs: 1st Place Amulya Yalamanchali; 2nd Place Arvind Mahankali.
11-16 yrs: 1st Place Kapila Marepalli, 2nd Place Srivani Rachakonda, 3rd Place Santha Kolli.
***Poem Recitation:*** 5-10 yrs: 1st Place Akshay Yeluri, 2nd Place Prerana Kottapalli, 3rd Place Pranava Dharba.
11-16 yrs: 1st Place Aashrita Marepalli, 2nd Place Apurva Mallampati, 3rd Place Kapila Marepalli.
**Elocution:** 5-10Yrs: 1st Place Pranav Dharba, 2nd Place Arvind Mahankali.
***Fancy Dress:*** 5-10 yrs: 1st Place Varanya Gade, 2nd Place Akshay Yeluri.
***Poster*** **:** 10-17 yrs: 1st Place Aashrita Marepalli, 2nd Place Kapila Marepalli & Harini Kanumury
***Rangoli:*** 7-10 yrs: 1st Place Ramya Gajula;
11-16 yrs: 1st Place Amulya Uppala, 2nd Place Aashrita Marepalli, 3rd Place Apurva Mallampati.

**TFAS UGADI CELEBRATIONS**
***Saturday April 22, 2006, 12-11 PM***
Competitions in the following
Supported by TANA North-East
**Classical Music (Vocal)**
**Light Music (Vocal)**
**Classical Dances**
**Movie Dances**
**Comedy Drama Skits (20 Min)**
**Prime Time Entertainment**
**See tfas.net for details.**

## ఆనవాళ్ళు

కాల్చేసిన వంతెనలు
దాటాల్సిన
అగాధాల్ని గుర్తు చేస్తాయి
కాలదన్నుకున్న సంబంధాలు
కోల్పోయిన జీవితమై
వెంటాడుతాయి
జీవం రాల్చేసుకున్న
ఎముకల చెట్టు కింద
ఒంటరితనం తచ్చాడుతుంది
డాలర్లు పండిస్తున్న
చేతుల్లో
వెచ్చదనమేదీ?
సుఖాలు విలసిల్లే
భోగభూమిలో
తొలకరికి పరవశించే
మట్టి పరిమళమేదీ?
గుండె చూరునుండి
వేళ్ళాడే మంచు కడ్డీలతో
యుగాల్ని కొలుస్తున్నాను
చిట్లిపోయిన స్ఫటిక మొఖాల్లో
నెలవంక చిరునవ్వులేవీ?
నడువ వీల్లేని రోడ్ల మీద
కప్పుకున్న దీర్ఘ రాత్రుల శీతలత్వాన్ని
ఎన్ని సుదూర ప్రయాణాలు ఛేదించగలవు
గమ్యం కోసం పరితపించే
మాట కోసం వెతుకుతున్నాను
నిద్రలో వత్తిగిలినప్పుడు
పగిలిన కలల పెంకులు
గుచ్చుకుంటాయి
చుట్టూ శబ్దమయ ప్రపంచమే....
అర్థమయ్యే మాటలుండవు!
ఒక ప్రాచీన నిశ్శబ్దం కోసం పరితపిస్తున్నాను
ఫెటిల్లున పగిలే
ఒక నిశ్శబ్ద నీటి బిందువు కోసం
ఆకాశం వంక ఆశగా చూస్తున్నాను
అనాది ఆగ్రహాన్ని వర్షించే
ఒక అఖండ వర్షధార కోసం
దోసిలి చాస్తున్నాను
బూడిద కుప్పల్లోంచి
కాంక్షలని
వెలికి తీసే
కాటికాపరిని ఎలుగెత్తి పిలుస్తున్నాను
జీవధ్వని లేని హోరు మధ్య
ఆకలి ప్రతిధ్వనించే
ఏక్ తార కావాలి నాకు!
అగాధాల్ని గుర్తు చేసే
కాలిన వంతెనల చివరి
ఆనవాళ్ళు కావాలి!!!

- నారాయణస్వామి

# SUBRAHMANYAM GANTI
## M.D.,F.A.A.P

*Kind and Gentle Care for Your Child*

**Board Certified in Pediatrics**
**Limited to infants, children and adolescents**

906 Oak Tree Road
Suite E
South Plainfield, NJ 07080
**(908) 822-1181**

OPEN - Monday to Saturday
Weekends & Evenings Available

By Appointment Only
Most Insurances Accepted

Affiliated to JFK, Muhlenberg, St. Peters & Robert Wood Johnson Hospitals

# మెఱపులు: మహాభారతములో యుద్ధనేరములు: తిరిగిరచన

-వేమూరి వేంకట రామనాధం, న్యాయార్కు

ఈ మధ్య యుద్ధ సంబంధ మైన చర్యలనేకము నేరములని ప్రజ పరిగణిస్తోంది; అనేక విధాలయిన న్యాయ విచారణలు కూడ చెలరేగుతున్నాయి. ఇలాంటి దుశ్చర్యలు చేయడం దీర్ఘకాలంలో ఒకే రీతిని మానవ ప్రకృతికి సహజమా అన్న సందేహం మనకు కలుగ వచ్చును. ప్రత్యేకించి యిది అది అని కొన్ని చెడు కృత్యాలను ఎత్తి చూప నక్కఱ లేదుకాని; యీనాడు ఏ పత్రికలు చూసినా, "ఇదిగో అదిగో" అని విని సహించలేని చెడ్డ పనులు మన చెవిని పడుతున్నాయి. కనులు మూసికొని బుద్ధికిటెక్కలు కల్పించుకుంటే, యీమానవ దుష్కార్య చరిత్ర క్రొత్తదికాదు, ఎంతో అనాది నుండి వస్తూఉన్నదే అనిచెప్పవచ్చు. కొన్ని నెలలక్రింద ఈవిషయం నామనసుకు వ్యధ కలిగించగా ఒక వ్యాసం వ్రాశానీవిషయంపై. యుద్ధ నేరాలు, యుద్ధానంత నేరాలు అపరి మితంగా ఉంటున్న కారణంగా, ఈవిషయంపై తిరిగి ఒక వ్యాసం వ్రాస్తున్నాను మహా భారతం నేపథ్యంగా తీసికొని, వెనుకటి వలెనే. అందులోని అంశాలకు, విశ్లేషణకు కొంత భిన్నంగా ఈవ్యాసం కూర్చాను.

"నేరము" నకు నిర్వచనం - చిన్న మాటలలో- చేయ కూడనిది యని. ఆ చేయరానితనం చట్టం వల్ల సంభవించ వచ్చు ; లేదా అంతకు మించిన మానవతాతులనం వల్ల నిరేశింప బడవచ్చు. చట్టం పరిధిలోనికి సులభంగా రాని వెన్నో నేరాలు ఈ తులనంలో బైటపడతాయి.

యుద్ధకాలంలో విజేత చేసిన నేరాలన్నీ సులభంగా తేట తెల్లం కావు: ముఖ్యకారణం తన విజేతృత్వంలోనే ఉంది. బలవంతుడిది రాజ్యం అన్న లోకోక్తి అలా ఉంచి, తన విజయంలో దాగియున్న నేరాలెన్నో ప్రజల దృష్టి నుండి తాత్కాలికంగానైనా మఱుగు పడియుంటాయి. కాలం పరుగులో అవి బైట పడక మానవు, కనీసం తార్కిక స్థాయిలో నైనా.

ప్రస్తుత -శీర్షిక- అంశం విశ్లేషించటంలో ఒక ముఖ్యమైన తొలి పలుకును గమనించాలి. ఒక నేరానికి మఱొక ఎదురు నేరం సమర్ధన కాదు. "అతడా నేరం చేశాడు గదా, ఈనేరం వానిమీద నేను ప్రయోగిస్తే యేమి" అన్నది కుతర్కం క్రిందికి వస్తుంది. ఒకడు చేసిన నేరానికి తగిన శిక్ష న్యాయబద్ధంగా - చట్టబద్ధంగా - విధింపబడాలేకాని, మఱొక వ్యక్తి తన యిచ్చవచ్చిన నేరం వాని మీద ప్రయోగించి "అహహా" అని తృప్తి పడరాదు. ఒక నేరానికి తగిన శిక్ష ఏదో, యెవరు ఎలా ఏ పరిస్థితులలో దానికి తగిన "ప్రతి" చేకూర్చాలో తొలి నేరగ్రస్థుని యిష్టంలోకన్న "ధర్మం" యొక్క ఆదేశం మీద ఆధారపడి యుండాలి. మనకు పరిచితములైన న్యాయ స్థానాల మూలోద్దేశం యిదే

ఈ అంశం మనం విమస్మరించరాదు. ఈవ్యాసం సందర్భంలో, యుద్ధానికి ముందు కౌరవులు ఎన్నో నేరాలు చేశారు. లక్క యింటిలో పాండవులను తగులబెట్ట ప్రయత్నించారు. నిండు సభలో ద్రౌపదికి వస్త్రాప హరణం చేశారు. ఇలాంటి జాబితాను గుర్తు చేస్తూ, కృష్ణుడు దుర్యోధనునితో అంటాడు "కీడొకనాడు సేసియు నొక్కనాడు సేయవె జనియించినదాదిగా"(ఉద్యోగపర్వంలో 366-368 పద్యాలు). అంతేకాదు, "మాయలు గల పగఱ మాయాప్రకారంబులం బరిమార్చుటయు తగు" నని కూడ కృష్ణుడు వక్కాణిస్తాడు.

(శ.ని.271) భీముడు పడియున్న దుర్యోధనుని తలను తన్నటం జూచి, అర్జునుడే "ప్రియంబందని డెందంబుతో (గీడుమెదలాడక యూరకుండె" (శ.ని.310)

యుద్ధ నేరం పసికట్టటం అంత సులభం కాదు. ప్రస్తుత కాల పరిస్థితులలో ఈవిషయం ఎంతో స్పష్టంగా తెలుస్తుంది. యుద్ధ పద్ధతులు, పరికరాలు మారిన యీదినాలలో ఎవరు ఎవరిని చంపుతున్నారో, సైనికులు కాక మిగత అమాయక ప్రజ ఎందరు మారణ హోమంలో బలి అవుతున్నారో తేల్చటం కష్టం. ఈఅస్పష్టతల వలననే యుద్ధనేరములను విచారించటం, ఫలానా వ్యక్తి యుద్ధ నేరస్థుడని తీర్పు చెప్పటం ఎంతో కష్టంగా ఉంది. మనం వివరించే మహాభారతయుద్ధసందర్భంలో మాత్రం ఈ సమస్య అంతగా మనను బాధించదు. ఎందుకనగా, ప్రతి విషయం దాదాపు స్పష్టంగానే చెప్పబడింది.

ఈ వ్యాసానికి ఉపోద్ఘాత ప్రాయమైన మాట ఒకటి ఉంది. ఈచర్చ భారతంలోని వ్యక్తులందఱను మానవస్థాయిలోనే పరిగణించి, వారి చర్యలను తులనం చేయబోతున్నాము. కృష్ణుని వంటి దివ్యాంశ సంభూతులు ఉన్నారు. వారి మహిమలు మధ్యమధ్య కనబడతాయి కాని,అందఱను - ముఖ్యంగా శ్రీకృష్ణుని -మానవులుగానే పరిగణించి యీ చర్చ సాగిస్తున్నాను. ఇది ప్రధానంగా మనం గుర్తు పెట్టుకొన వలసిన తొలి అంశం.

ఈవ్యాస చర్చకు ప్రోద్బలం కూర్చే ఒక కారణం: మహాభారతం కేవలం రాజకీయ కథ. రాజ్యం కోసం ఇరుపక్షాలు - దాయాదులు- పోట్లాడుకుని, చివరకు ఒకరు సర్వ నాశనము చెంది, రెండవ పక్షం వారు విజయం సాధించి రాజ్యం తమ స్వాధీనం చేసుకుంటారు. ఈ

విషయాల దృష్ట్యా కూడ యుద్ధంలో జరిగిన నేరాలను చర్చించటం సమంజసం అని నా ఉద్దేశ్యం.

మొట్టమొదటి యద్ధనేరం భీష్ముని చంపటంలో. ఈ కథ - మిగత క్రింది కథలు - బహుజన విదితములేకనుక అవసరమైన సూక్ష్మవాక్యాలలో మాత్రం కథా భాగం చెబుతాను. భీష్ముని చంపటానికి మార్గ మేదో కన్గొనుమని కృష్ణుడు సూచించగా, ధర్మరాజు వానిని అడుగగా, భీష్ముడు చెబుతాడు. ఆ పన్నాగంలో భీష్మునికి అంతం కలిగిస్తారు పాండవులు.

ఈ పాండవనేరానికి అనుకూల మయినది మయినది భీష్ముని నేరం. తనను నమ్ముకొని దుర్యోధనుడు యద్ధంలోకి దిగాడు. అతడు రాజు, తాను సైనికుడు. తన ప్రభువుకు కీడు కలిగించే ఉపాయంలో తాను భాగస్వామి అయి యుండటమే కాక, తానే మార్గ సూచకు డైనాడు - అదీ యుద్ధ మధ్యంలో, శత్రువులు (పాండవులు) తట్టుకొన లేని దీనావస్థలో! ఇది మాత్రం భీష్ముని యుద్ధనేరం కాదా? తన ప్రభువే గెలిచి సమ్మగ సింహావలోకనము, విచారణ చేసి యుంటే యిది యుద్ధనేరమని తీర్మానింప బడియుండదా?

సరిగా ఇలాంటిదే ద్రోణ వధ - పైగా తెలిసి, భీముని మాట ద్రోణుడు సత్యముగా పరిగణించడని తెలిసికొని పచ్చిఅబద్ధం ఆడాడు ధర్మానికి నిధి యైన ధర్మరాజు. అసత్య భయం మనసును పీడిస్తూనే యుంది, అయినా - కృష్ణుని సలహామీద - అబద్ధం ఆడాడు. "అశ్వత్థామ హతః" అన్న ధర్మరాజే మనసు కుదుటపడక "కుంజరః" అని మెల్లగా మాట నమిలాడు. మహాభారత యుద్ధ పర్యవసానం మార్చిన కారణాలలో ఇది రెండవ యుద్ధనేరం.

మూడవది కౌరవ వర్గంలో అనిష్టంగా చేరిన శల్యునిది. తన రథి కర్ణునిపై ప్రతి నిముషం నిరుత్సాహం చిప్పిలిస్తూ ఓటమిని మాత్రమే సూచిస్తూ, వ్యవహరించాడు. ఒక వాక్యంలో చెప్పవలెనంటే, అక్కడ కృష్ణుడు అర్జునునికి ఎంత సహాయకపాత్ర వహించాడో, ఇక్కడ శల్యుడు కర్ణునికి అంత నిరనుకూల పాత్ర వహించాడు. ఇది యుద్ధనేరంగా ఎందుకు పరిగణించ వలసియుంటుందంటే, "అలా చేస్తాను" అని ముందే పాండవులకు మాట యిచ్చాడు. తన సేవాధర్మం కృత్రిమంగా స్వామికి క్షయ కారకంగా నిర్వర్తించాడు - యుద్ధం దారుణంగా చెలరేగిన ప్రచండ సమయంలో! భీష్మద్రోణుల వంటి మహారథులు మడసిన అనంతరం!

నాలుగవ యుద్ధనేరం దుర్యోధనుడు సర్వ నాశనం అయిన పిదప డస్సి మడుగులో - దుఃఖ వార్ధిలో - మునిగి యున్నప్పుడు తటస్థమయింది. అలసి సొలసియున్న వానిని రెచ్చ గొట్టి కవ్వించి, యుద్ధానికి ఈడ్చారు పాండవులు. సరే గదాయుద్ధం మొదలయింది, భీమునికి దుర్యోధనునికి. భీమునికి లావెక్కువగాని తెలివి తక్కువ అని యెఱిగిన కృష్ణుడు గదాయుద్ధం ఘోర ప్రకరణంలో ఉన్నపుడు భీమునికి సైగ చేస్తాడు. భీముడు దుర్యోధనుని తొడమీద కొడతాడు. దానితో, పాపం వాని పని సరి. భీముడు గెలిచాడు. ఈ యుద్ధ సరణి నేర సమానమని గగ్గోలు బయలు దేరుతుంది. కృష్ణుడు కౌరవుల తొలి నేరాలన్నీ యేకరువు పెడతాడు, భీముని చర్యకు సమర్ధనగా, ఈ విచారణకు మనస్సు చివికి బలరాముడే అచ్చట నుండి వెళ్ళి పోతాడు. భీముడు దుర్యోధనుని తొడపగుల కొడతానని - ఆనాడు, ద్రౌపదిని అతడు తన తొడమీదకు రమ్మని సైగ చేసిన నాడు - ప్రతిన పట్టాడు గదా, అది యిలా తీర్చుకున్నాడు. కాని యుద్ధనియమాలు, ధర్మాలు గల ఆదినాలలో ఇది యుద్ధనేరమే, భీముని ప్రతిన ఎలాఉన్నా

నేను సూచించదలచిన చివరిది ఘోరాతిఘోరమైన యుద్ధ నేరం; ఎన్నో కోణాల నుండి. అది చేసింది పాండవులు కాదు, వారి ఎదుటి పక్షానికి చెందిన అశ్వత్థామ. యుద్ధం చివరలో ఒక అర్ధరాత్రి చీకటిలో ఎగబడి, నిద్ర పోతున్న ఉపపాండవులను "పరపరా" పశువులను నఱికినట్లు నఱికాడు. ఆనాటి యుద్ధ ధర్మాలన్నింటినీ అతిక్రమించిన కసాయి ప్రవర్తన మిది! పాండవుల నేమీ చేయ లేక, వారి నిద్రాంకితు లైన పిల్లలను పొట్టపెట్టుకున్నాడు అశ్వత్థామ, సమర విద్యాగురువైన ద్రోణుని కుమారుడు. ఇది మహాభారత యుద్ధంలో జరిగిన తుట్టతుది చంపుడు; నీచతమమైన నేరం. మిగిలిన నేరాలు - పైన చెప్పబడినవి- కనీసం యుద్ధ భూమిలో, అనుమిత సమయాలలో, జరిగినాయి. ఇదో యుద్ధరంగం మీద కాదు, న్యాయసమ్మతమైన సమయంలో కాదు; దొంగచాటుగా కసాయి వాని కోత వలె సాగింది. మిగత యుద్ధనేరాల కన్న దీని దౌర్భాగ్య మేమంటే, ఇది మానవతా తులనంలో పాపపంకిలం గాను, హేయంగాను తేలుతుంది. ఎంతటి శత్రువు నైనా అంత మొందించ రాని కిరాత స్థాయిలో ఈ హత్యలు జరిగినాయి.

ఈ వ్యాసం సక్షిప్తంగా, తెలిసిన కథలను తిరిగి ప్రపంచించ కుండా వ్రాశాను. ఈ యితివృత్తానికి దగ్గఱి సంబంధం ఉన్న నా యిటీవలి రచనలు రెంటిని పేర్కొంటాను. ఒకటి "తెలుగు జ్యోతి"లో పడిన "ఆదర్శం, దర్పణం, ఆదేశం" అన్న వ్యాసం; తెలుగు విశ్వవిద్యాలయం వారు ప్రచురించిన "మహాభారత సమీక్షా వ్యాసములు" అన్న నా పుస్తకం రెండవది. సాధ్యమయినంత వఱకు పునశ్చరణలు లేనట్లుగా ఈ వ్యాసం కుదించి వ్రాశాను.

*With Best Compliments from* THOGA VISWAM

# VISWAM FINANCIAL SERVICES

FINANCIAL STRATEGIES
FOR THE NEW MILLENIUM

**BUSINESS * EXECUTIVE**
**PROFESSIONAL * PERSONAL**



826 INMAN AVE
EDISON, NJ 08820
Phone: (732) 396-4860, (732) 460-1335  Fax: (732) 396-9569
E-mail Address: thoga.viswam@nmfn.com
WEBSITE: www.nmfn.com/thogaviswam

Our ***Financial Services Team*** is a group of experienced advisors dedicated to the responsibility of offering all clients (Personal, Business, and Employer) quality **PROFESSIONAL, FINANCIAL, INVESTMENT, AND INSURANCE SERVICES.**
We are associated with the **NORTHWESTERN MUTUAL LIFE** and a large number of other *Quality* Insurance carriers and Investment Firms.

**INSURANCE PRODUCTS**

* Life Insurance
* Insured Savings/Investment Plans
* Disability Income Plan
* Estate/Second-to-die Plan
* Health Insurance Plan
* Long Term Care Plan
* Visitor's Medical Insurance

**INVESTMENT PRODUCTS**

* Stocks, Bonds, Mutual Funds
* CDs, Money Market Funds
  Zero Coupon Bonds

**RETIREMENT PLANS**

* IRA , SEP IRA, ROTH IRA
* Pension Plan
* Profit Sharing Plan
* 401(k) Plan

♦ Funding Options
  Securities & CDs

**ANNUITIES**

* Fixed & Variable
  Annuities

You can call us with complete confidence that you are getting the best.
Our mission is to enhance the overall financial well-being of our clients.

# VENKAIAH DAMA MS PE. CLU. ChFC

143-02 45th AVE. FLUSHING, NY 11355
PHONE: (718) 886 4077 FAX: (718) 886 7007
PHONE®: (718) 762 7173 E-mail: venkaiah.dama@nmfn.com

**(In Financial Services since 1976)**



**TAX SAVINGS and/or DEFERRALS**

JOINT COMPLIFE INSURANCES
529 COLLEGE SAVINGS PLAN
FIXED & VARIABLE ANNUITIES
IRAS: REGULAR, ROTH, SEP, SIMPLE & NON-QUALIFIED
KEOGH & CORPORATE PENSION PLANS
REQUIRED MINIMUM DISTRIBUTIONS
FOUR WAYS TO REDUCE CAPTIAL GAIN TAXES


## శ్రీ వారు - ఎక్సర్‌సైజ్

**- శ్యామల దేవి దశిక**

మామూలుగా స్లిమ్ము గా వుండే మా వారు ఈమధ్య బరువు పెరుగుతున్నారనిపించింది. కారణం ఏమిటా అని ఆలోచించాను. ఒంట్లో అనారోగ్యం ఏమీలేదు. నా వంటలోనూ మార్పు లేదు. ఆ మాటకొస్తే వెనకటికంటే నూనెలూ అవీ తగ్గించి ఇంకా జాగర్తగా చేస్తున్నాను. వున్నట్టుండి తట్టింది బుర్రకు ఇదంతా ఆ దేవుడి మహత్యం అని!!

భక్తి పాలు కాస్త ఎక్కువగా వున్న మా వారు గుడికి తరచు వెళుతూ వుంటారు. ఒక్కొక్కసారి ఆయనకు ఏమీ తోచకపోతే అలా గుడికి వెళ్ళొస్తా అంటూ వున్నట్టుండి మాయమవుతారు! పెళ్ళయ్యి ఇన్నేళ్ళయినా మావారికి అసలు ఇంత భక్తి వుందని మా వూళ్ళో అలయం వెలిసేదాకా నాకు తెలీదు సుమండీ! గుళ్ళో దేముడ్ని ఎంత భక్తిగా ప్రార్థిస్తారో నాకు తెలీదు కానీ, దేముడి ప్రసాదాన్ని మాత్రం చాలా భక్తిగా స్వీకరిస్తారని తెలుసు. ఆయన అక్కడ ప్రసాదాలు తిని మాకోసం అని ప్రత్యేకంగా ఇంటికికూడా పట్టుకొస్తారు. నేను, మా అమ్మాయి ప్రసాదాన్ని ప్రసాదంలా తీసుకొంటాం. ఆ తర్వాత తను తెచ్చిన వన్నీ అక్కడే వుండటం చూసి "అయ్యో ప్రసాదాలు పారేయకూడదర్రా" అంటూ శ్రద్ధగా పూర్తి చేస్తుంటారు. మా వారు ఇలా ప్రసాదాలు ఇంటికి పట్టుకొచ్చే తీరు చూస్తే నాకు పెద్ద అనుమానం వస్తుంది. గుళ్ళో ఈయనకు అట్రాక్షన్ దేముడా లేక ప్రసాదాలా? అని. ఫ్రీక్వెంట్ ఫ్లయిర్స్‌కు లాగా ఫ్రీక్వెంట్ డివోటీస్ కు ప్రత్యేకంగా ఎక్కువ ప్రసాదాలు పెడతారనుకుంటా!

గుడికి వెళ్ళటం బాగా అలవాటైన తర్వాత మునుపటిలాగ ఏదైనా స్వీట్ చెయ్యవోయ్ అని అడగటం మానేసారు మావారు. నాకు శ్రమ కలిగించడం ఇష్టం లేక పాపం మానుకున్నారనుకున్నా. కానీ తర్వాత తెలిసింది అసలు కారణం. చక్కగా ఇంతలేసి నెయ్యి పోసి, జీడిపప్పులూ అవీ పుష్కలంగా వేసి చేసిన చక్రపొంగలి - పొంగల్, మీగడ పెరుగుతో చేసిన దద్దొజనాలు, డాలరు పెడితే బేసబాలంత సైజ్ లో ప్రసాదం

లడ్డూలు, ఇవి కాక భక్తులు వెరైటీగా చేసి తీసుకొచ్చే ప్రసాదాలముందు నేను చేసే లోకేలరీ, లోఫాట్ స్వీట్లు ఏం నచ్చుతాయి. ఏదైతేనేం గుడికి వెళ్ళటం మొదలు పెట్టిన తర్వాతనుంచి మా వారు వళ్ళు చేసి రంగు తేలిన మాట నిజం!

పోనీ ఈ గుడికి వెళ్ళటం కాస్త తగ్గించటమో లేక ప్రసాదాల కోటా కాస్త తగ్గించటమో చేయమని అందామనుకొని మళ్ళీ ఎక్కడ అపార్థం చేసుకొంటారో, ఏం అపచారం జరుగుతుందో అని చెంపలేసుకొని నోరు మూసుకున్నా. సరే ప్రసాదాలు తింటే తిన్నారు, దానికి తగ్గట్టుగా ఎక్సర్ సైజ్ చేస్తే ఈ వెయిట్ సమస్య వుండదు కదా అనిపించింది. ఆలోచన రావడమేమిటి వెంటనే పుట్టిన రోజు వంకతో "అన్న ప్రాసన నాడే ఆవకాయ" సామెత గుర్తుంచుకొని సింపులుగా ఎక్సర్ సైజ్ బైసికిల్ ఒకటి కొన్నా మావారికి. పాపం లేవగానే స్వీటుతో నోరు తీపి చేస్తారనుకున్నారు కామోసు, అలాంటి కార్యక్రమం ఏమీ లేకుండా వుత్తినే సైకిలు చూపించేసరికి నిరుత్సాహపడిపోయి "గుడ్..ఇటీజ్ వెరిగుడ్" అంటూ గుడికి వెళ్ళిపోయారు!

కొద్దిరోజులైన తర్వాత గమనించాను మావారు ఎక్సర్ సైజ్ చెయ్యటం లేదని. మొదటి రెండు రోజులు నేనేమనుకుంటానానో అని చేసాననిపించారు. కారణం ఏమిటీ అని అడిగితే దానికి మావారు "వుట్టినే ఎక్సర్ సైజ్ చెయ్యాలంటే బోర్ గా వుందోయి" అన్నారు. పేపరు చదవటం లాంటి అలవాటు లేదని తెలిసి పోనీ ఏదైనా పుస్తకం చదువుకోండి, చక్కగా వాటర్ బాటిల్ పెట్టుకోడానికి, పుస్తకం, కళ్ళజోడు పెట్టుకోడానికి ఎంత సౌకర్యంగా అమర్చారో చూడండి అన్నా, కాస్త మావారిని ఉత్సాహపరిచే వుద్దేశ్యంతో. దానికి మావారు వెంటనే "అదీ అయింది. పుస్తకంలో ఒక పేజీ చదవకుండానే నిద్ర ముంచుకు వస్తోంది." అన్నారు. ఎప్పుడంటే అప్పుడు నాప్‌లు కొట్టడంలో ఘనులైన మావారు. అయితే ఎలా మరి? ఈమధ్య డాక్టర్ కూడా చెప్పినట్టున్నారు కొద్దిగా వెయిట్ తగ్గాలని అన్నా ఎలాగో అలా ఈయన్ని దోవలో పెట్టాలని. "అదే అలోచిస్తున్నా. ఎక్సర్ సైజ్ చెయ్యాలంటే ఏదో ఒక ఇన్ సెంటివ్ కావాలి, అది మాత్రం తెలిసిపోయింది" అన్నారు.

ఒక రోజు నేను అఫీసు నుంచి ఒచ్చేసరికి మావారు చాలా హడావిడిగా కనిపించారు. ఏమిటబ్బా అని అనుకునేలోపే, నా చెయ్యి పట్టుకొని గబగబ బేస్‌మెంట్ లోకి లాక్కెళ్ళారు. అప్పుడే స్టోర్ వాళ్ళు డెలివర్ చేసిన 67" హైటెక్ టీవీ, వున్నవి చాల్లేదన్నట్లు ఇంకో డివిడి, స్పీకర్లు గట్రా అన్నీ అక్కడ వున్నాయి. నేను నోరు తెరిచి అడిగేలోపే మావారు నావైపు చూస్తూ ఇవన్నీ నీకోసమే కొన్నా అన్నారు! హఠాత్తుగా టీవీ ముందు పట్టుమని పది నిమిషాలు కూడా కూర్చోలేని నాకా? ఇవన్నీ అనుకొన్నా. నా భావాన్ని గ్రహించినట్టున్నారు, వెంటనే 'అదేనోయ్ నీకోసం అంటే నాకోసం అన్నమాట! నాచేత రోజూ ఎక్సర్ సైజ్ చేయించాలని ముచ్చట పడుతున్నావు కదా, నీకోరిక తీరుద్దామని కొన్నా. నేను ఎక్సర్ సైజ్ చెయ్యాలంటే ఏదైనా కాలక్షేపం వుండాలి అన్నాను కదా, అయినా ఎన్నో రోజులుగా బేస్‌మెంట్‌లో entertainment system ఒకటి అమర్చాలని అనుకుంటున్నదేగా ఒకే దెబ్బకు రెండు పిట్టలని కొనేసా' అన్నారు గర్వంగా! వెనకటికెవడో ఈయనలాంటి వాడే నాడా దొరికింది కదా అని గుర్రం కొన్నాట్ట! ఏదో రోజూ కాసేపు తొక్కమని సింపులుగా సైకిలు కొనిస్తే అందుకని వేలకు వేలు పోసి అక్కర్లేని నానా చెత్తా కొన్నారు. కొన్నవన్నీ చక్కగా పదికాలాలపాటు పనిచెయ్యాలని వెంటనే గుడికి వెళ్ళి పూజలు చేయించి ప్రసాదాలు కూడా పట్టుకొచ్చారు.

ఇప్పుడు మావారు ప్రతి రోజు బోలెడంత సేపు ఎక్సర్ సైజ్ చేస్తున్నారు! ఎక్సర్ సైజ్ కు ముందు మావారి warm up కార్యక్రమం చూడముచ్చటగా వుంటుంది. నీరసం రాకుండా తెచ్చుకున్న ప్రసాదాలు తింటూ, గొంతెండి పోకుండా సోడాలు, జూస్‌లూ తాగుతూ, బోర్ కొట్టకుండా wide screen మీద జోరుగా తెలుగు సినిమాలు చూస్తూ, చెమట పట్టి చికాకు కలగకుండా చక్కగా ఎయిర్ కండిషన్ వేసుకుంటూ క్రమం తప్పకుండా ఎక్సర్ సైజ్ చేస్తున్నారు. I am proud of him! ఎటొచ్చీ మావారు మునుపటికన్నా పిసరంత ఒళ్ళు చేసినట్టు మీకు కనిపిస్తే ఆమాట మాత్రం మావారితో అనకండేం!!



Dentistry For All Ages

Family Dentist

Member of ADA & NJDA

# Madhavi V. Kadiyala D.D.S.

General & Cosmetic Dentist

## DENTAL ILLUMINATIONS

660 Princeton Meadows Shopping Center
Plainsboro Road, Plainsboro, NJ 08536
(Next to Asian Food Market)

***Modern Facility With State Of The Art Equipment***

**Digital Radiography:** Fast & Safe X-rays With Less Radiation
**Preventative Care:** *Oral Hygiene, Sealants, Fluoride & Bad Breath (Halitosis) Treatment*
**Oral Surgery:** Surgical & Non-Surgical Extractions
**Endodontic Therapy:** *One Visit Root Canals Using Rotary Prosystem for Speed & Accuracy*
**Periodontal Therapy:** Soft Tissue Management with Prodentec Ultrasound Scalers
**Prosthetic Dentistry:** Metal Free Partials, Complete Dentures & Night Guards
**Cosmetic Dentistry:** *Teeth Whitening (In Office & Take-Home Bleaching Products), Old Metal Fillings Replaced with White (Non-Mercury) Restorations, Bonding, Veneers, Porcelain Crowns & Bridges*

- ☐ Affordable Quality Dental Care For Entire Family
- ☐ Special Courtesy For Patients Without Insurance
- ☐ Gentle Care for Sensitive Patients
- ☐ Personalized Care for All Ages
- ☐ Most Insurance Plans Accepted
- ☐ Senior Citizens Discount

## New Patients Welcome

Emergency, Evening & Weekend Appointments Available

## 609-275-9688

***Picture Is Worth a Thousand Words But Your Smile is Worth Much More***

**THIS PAGE IS SPONSORED BY PROGRESSIVE REALTY PARTNERSHIP**

# PROGRESSIVE REALTY PARTNERSHIP

**Dr. H. S. Gopalaswamy**
33 King Arthur Ct., New City, NY 10956
Phone: (845) 708-0011

**Mr. Venkaiah Dama**
143-02 45th Ave. Flushing, NY 11355
Phone: (718) 886-1034

INVESTING IN: MOTELS, STRIP MALLS LAND
RENOVATING AND/OR BUILDING MOTELS

SINCE 2003 BOUGHT AND PROMOTED FIVE VENTURES $15M
TWO VENTURES WORTH 20M IN PIPE LINES

SEEKS ASSOCIATES AND INVESTORS

**RETURNS**

**Associates**
Disbursement 8%/year
Tax benefits & Equity Build up
Capital gains

**Investors**
Corporate and personal guarantees
for principal with up to 10% return
Term two to three years

## "బొమ్మల కొలువులో కలకలం"

- చల్లా సత్యవతి, Matawan, New Jersey

"దినకరుడు మకరరాశి ప్రవేశించగానే
అరుదెంచె ఉత్తరాయణ పుణ్యకాలం
కనులపండువుగా పూసినవి గుమ్మడిపూలు
ఆదిత్యునకు బంగారు అర్ఘ్యమనునట్లు

"పులిప్రక్కనే మేక ఏన్గుల మధ్య కుందేలు
పూరిల్లు , మేడ, మోటారు ఎద్దులబండి వరుస
రాజు, బంటుకు సామరస్యము సమకూర్ప
కనువిందయ్యె సంక్రాంతి బొమ్మలకొలువు"

శ్రీ కరుణశ్రీ గారి "స్వర్ణసంక్రాంతి" లోని ఈ అందమైన పద్యాలు పెద్దలను, పిన్నలనూ కూడ అలరిస్తాయి.

మకర సంక్రాంతి భారతదేశానికంతకూ పర్వదినమే అయినా తెలుగువారికి పెద్దపండుగ. ఎండావానలనూ కష్టనష్టాలను ఓర్చి, పండించిన ధాన్యపురాశులను కన్నులారగ చూసుకున్న రైతన్న ఆనందం వర్ణనాతీతం. ఇంటి ఆడపడుచులు పిల్లాపాపలతో పుట్టింటికి రాగా, తల్లితండ్రుల ముఖాలలోకి వెలుగు వస్తుంది. ద్వారబంధాలపై మామిడాకులు బంతిపూలతోరణాలు ఇటూఅటూ కదులుతుంటే, ముంగిట్లో చిన్నారులు పెట్టిన ముత్యాల ముగ్గులు వచ్చేపోయేవారికి స్వాగతాలు పలుకుతాయి. ఈ అందాలూ, ఆనందాలు ఒక ఎత్తు, తెలుగువారింట బొమ్మలకొలువు ఒక ఎత్తు. సంక్రాంతి దగ్గర పడగానే ప్రతి ఆడపిల్లకు తన పుట్టిల్లు, అమ్మ, నాన్నలతో, స్నేహితులతో గడిపిన తీపిరోజులు గుర్తుకొచ్చి, మనసు అటే పరుగెడుతుంది. నాకు కూడ నా చిన్ననాటి రోజులు, బొమ్మలకొలువు జ్ఞప్తికొచ్చి నాలుగు మాటలు చెప్పాలనే ఉత్సాహం కలిగింది. పండుగ వారం రోజులుండగానే, ఇల్లంతా శుభ్రంచేయించి బొమ్మలకొలువుకు తగిన ప్రదేశం ఎన్నుకొని, రంగుకాగితాలతోను, ముగ్గులతోను అలంకరించేవారము. మారుమూల పడి వున్న చెక్కపెట్టెలను, బల్లలను తెచ్చి సైజులవారీగా పరచి మెట్లు అమర్చి, వాటిపై తెల్లటి దుప్పట్లను పరిచేవారు. ఇలాంటి పనులన్నీ మా అన్నయ్యలు, మా ఇంట్లోనే వుంటున్న నూకరాజు చేసేవారు. నూకరాజు రంగుకాగితాలతో పూలచెట్లను తయారు చేసేవాడు. కొన్ని చెట్లకు రంగు రంగుల పూలు వుండేవి. పాత బొమ్మలన్నీ అటక మీదినుండి దింపి, చక్కటి రంగులు దిద్దేవాడు. అతని చేతిలో నీలం కుందేళ్ళు ఆకుపచ్చ కొంగలు తయారయ్యేవి. అయినా మాకందరికీ ఎంతో నచ్చేవి. పెట్టెలు తెరిచి బొమ్మలన్నిటినీ తీసి, తుడిచి, వరుసగా పేర్చిన వాట్లను చూస్తే,

చిన్ననాటి మిత్రులను చూసినట్లుండేది. మా చిన్న చెల్లెలు "శాలిని" తనకు బాగా నచ్చిన బొమ్మలను పట్టుకొని కూర్చొనేది. ప్రతి సంవత్సరం కొన్ని కొత్తవాటిని కొన్నా, పాత బొమ్మలను విడిచి పెట్టలేము. మా ఇంట్లో పాత బొమ్మలు చాలానే వున్నాయి. కొండపల్లి సెట్టు 'దశావతారాలు' మా అమ్మగారి చిన్నతనంలోనిదట. మెరుపు, రంగులు అన్నీ బాగున్నాయికాని, ఏ అవతారపురుషునికీ అన్ని భాగాలు లేవు పాపం! మత్స్యావతారునికి తల లేదు. పరుశురామునికి చేతులు లేవు. ఇప్పుడు మా చిన్నన్నయ్య అవసరం ఎంతైనా వుంది. వెంటనే తన పరికరాలతో వచ్చి, లోపించిన భాగాలను మరొకరివి తీసి చక్కగా అమర్చేవాడు. పరశురాముని తల మత్స్యరూపునకు అమరింది. కాళ్ళు శ్రీ రామునికి సరిపోయాయి. మొత్తానికి దశావతారాలలో ఎనిమిది బొమ్మలు చక్కగానే వున్నాయి. చిన్నన్నయ్యను 'తలలు మార్చేవాడు' అని పరిహసించేవారము. అందాల నర్తకీమణికి వెనుక భాగంలేదు పాపం. అయితేనేం, ఎద్దైనా ఆధారం పెడితే వెంటనే చక్కగా నాట్యం చేస్తుంది. అన్నీ ఇలాంటి బొమ్మలే అనుకోకండి. పార్వతీ పరమేశ్వరులు, రాధాకృష్ణుల రాసకేళి, పెళ్ళి ఊరేగింపు లాంటివి చాలా మంచి బొమ్మలున్నాయి. ముందుగా అమ్మ వినాయకుని బొమ్మను మధ్యన జాగ్రత్తగా పెట్టాక అందరం నమస్కరించేవారము. పైమెట్టు మీద శ్రీ దేవి భూదేవి సహిత శ్రీ వేంకటేశ్వరస్వామి వారికి రెండువైపులా లక్ష్మీ సరస్వతులు కొలువు తీరేవారు. క్రింది మెట్లను చిన్న దేవుళ్ళు (దేవుళ్ళు చిన్నవారని కాదు. బొమ్మలు చిన్నవని నా భావం) అలంకరించేవారు. ప్రతి సంవత్సరం వినాయకచవితి పూజలందిన గణపతి బొమ్మలతో ఒక మెట్టంతా నిండిపోయేది. మా పెద్ద తాతగారిచ్చిన అందమైన గాజుబొమ్మలు ముఖమల్ గుడ్డపై విరాజిల్లేవి. మరీ క్రింద మెట్లపై వివిధ జంతువులు, రకరకాల పళ్ళు, పక్షులు అమిరేవి. కొలువుకు రెండువైపులా ప్రకృతి దృశ్యాలతో కూడిన నందనవనాలను, చిట్టిఅడవులను కల్పించేవారము. నూకరాజు మట్టితో కొండ, దేవాలయం, మెట్లు తయారుచేసేవాడు. భోగి, సంక్రాంతి రెండురోజులు పేరంటం చేసి పళ్ళూ తాంబూలాలతోపాటు తీపి మిఠాయిలు, చిట్టిగారెలతో పేకట్లు కట్టి అందరికీ ఇచ్చేవారం. రాత్రి అయ్యాక అన్నయ్య స్నేహితులు కూడా కొందరు వచ్చి చెరువులోని ఎర్రని, తెల్లని తామరపూలు, మధ్యలో నీళ్ళు చిమ్ముతున్న ఫౌంటెను చూసి అన్నయ్యను అభినందించి, అమ్మ పెట్టిన ప్రసాదాలను తిని వెళ్ళేవారు. భోగినాడు ఉదయాన్నే మా పెరట్లో వేపచెట్టుక్రింద మా నాన్నగారు చిన్న భోగిమంట వేసేవారు. అందరం చుట్టూచేరి నవ్వుతూ కబుర్లు చెప్పుకుంటున్నాము. మా చిన్నక్క తనలో తానే నవ్వుకుంటూంటే అందరం 'ఏమిటి' అంటూ అడిగితే 'రాత్రి నాకు చాలా గమ్మత్తయిన కల వచ్చింది. వింటారా' అనగానే 'చెప్పు చెప్పు' అంటూ అందరం తొందర చేశాము. అక్కయ్య మొదలు పెట్టింది. 'నిన్న బొమ్మలన్నీ సర్దగానే మన దివ్య కుంకుమభరిణ పట్టుకొని బొమ్మలకి బొట్లు పెడతానని లేచింది. జరగబోయే ప్రమాదాన్ని ఊహించి "వద్దమ్మా వాళ్ళంతా చక్కగా బొట్టు పెట్టుకునేవున్నారు" అని నేను వారించానుకదా. ఆ సంఘటన నాలో ఆలోచనను రేపింది. నా ఊహలు చిలవలు పలవలు దాల్చి తమాషా అయిన కల వచ్చింది' అనగానే అందరం కుతూహలం ఆపుకోలేక 'ఆ కల చెప్పు' అంటూ అరిచారు. 'దివ్య అయిదో మెట్టుపైనున్న సీతాదేవికి బొట్టు పెడుతోందిట. బొమ్మలన్నీ కదిలి చెల్లాచెదరై, కొత్త చోట్లు నాక్రమించి, చిన్న నాటికను ప్రదర్శించాయి. వినాయకుడు ఏనుగు దగ్గరకు వచ్చి "నా తొండం నువ్వు పెట్టుకున్నావేమిటి" అని గర్జిస్తే అ గజరాజు తాపీగా "నువ్వే మా అన్నయ్య ముఖం తగిలించుకున్నావు" అంటూ దబాయించింది. ఇంతలో కృష్ణునితో నాట్యం చేస్తున్న రాధమ్మ వయ్యారంగా రాములువారి ప్రక్కకు జేరగా "రాధమ్మా నీ స్థానం గోపాలుని వద్ద కదా" అని మందలించారు. ఆంజనేయునితోక సగం తెగి లక్ష్మీదేవి ప్రక్కన పడగా, కోడలు సరస్వతి కిసుక్కున నవ్వింది. ఆవిడ ఊరుకుంటుందా "నీ వీణ కొండవెనకాల పడింది చూసుకో" అని తిప్పికొట్టింది. జపాను సుందరి విసనికర్ర ఊపుకుంటూ గౌతమబుద్ధుని ముందు నిలిచి నవ్వుతున్నా ఆయన చలించక తపస్సులోనే ఉన్నారు. ఇంకా ఎన్ని వింతలు!! గుడిలోని పురోహితుడు హారతి పళ్ళెంతోసహా జూలో వున్నారు. సింహం ప్రక్కనే లేడికూన పచ్చిక మేస్తోంది. నాకు కణ్వుని ఆశ్రమం గుర్తుకు వచ్చింది. పొలం పనులు చేసుకొనే రైతన్న తాజ్‌మహల్ దర్శిస్తున్నాడు. కాళీయమర్దనం లోని పెద్ద పాము కృష్ణున్ని విడిపించుకొని, ఫౌంటెన్ దగ్గర ఈత కొడుతోంది. ఇవన్నీ చూసిన నాకు నవ్వాగలేదు. ఇంతలో పెద్ద గాలి వీచగా క్రోటను మొక్కలపైనున్న పక్షులన్నీ గోలగోలగా ఎగరసాగాయి. క్రింది మెట్టుపై నున్న షావుకారుగారి పప్పులు బియ్యం విరజిమ్మి తినసాగాయి. అరుపులతో నాకు మెలుకువ వచ్చేసింది. ముందు ఇదంతా నిజంగానే జరిగిందనుకుని, గబగబా హాల్లోకి వెళ్ళి చూస్తే బొమ్మలన్నీ మనం సర్దినట్లే వున్నాయి. ఇదంతా కలే కదా. బొమ్మలు ఆడిన నాటకం అని సంతోషించి పెరట్లోకి వచ్చాను' అంటూ కథ ముగించింది. అందరం భోగి తలంట్లకోసం లేచాము. పేరంటానికి వచ్చిన మా స్నేహితులందరూ ఈ కథ విని ఒకటే నవ్వుకున్నారు. ఆనాటి పండుగ విశేషాలు జ్ఞాపకం చేసుకొని, మీకు చెప్పినందుకు ఆనందంగా వుంది.

అందరికీ సంక్రాంతి శుభాకాంక్షలు.

**All Smiles**

**General, Cosmetic, & Implant Dentistry**

## Vishali Nandiwada, D.M.D

**High Quality Personalized Care**

**Office Hours by Appointment**
24 Plaza 9, Manalapan, NJ 07726
**(732) 431-2622**

**************************************************************

## Lakshmi Nandiwada, M.D., F.A.A.P

**Board Certified in Pediatrics**

**Pediatrics and Adolescent Medicine**

24 Plaza 9, Manalapan, NJ 07726
**(732) 431-0505**

Office Hours by Appointment
Most Insurances Accepted

**************************************************************

## Prem A. Nandiwada M.D., M.S.

**Board Certified in Internal Medicine**
**Gastroenterology**

24 Plaza 9, Manalapan, NJ 07726
**(732) 625-0210**
267 Hobart Street, Perth Amboy, NJ 08861
200 Perrine Road, Suite 227, Old Bridge, NJ 08857

Participation in most local hospitals
Office Hours by Appointment
Most Insurances Accepted

# పగిలిన బొమ్మలు

- బి. వి. ఎస్. ఎస్. లక్ష్మి, విశాఖపట్నం

అప్పటికి విశాలాక్షి పోయి పన్నెండు రోజులు గడిచాయి. వచ్చిన బంధువులంతా ఉండకూడదంటూ బయలుదేరి వెళ్ళిపోయారు. కుటుంబ సభ్యులు మాత్రమే ఆ ఇంట్లో మిగిలారు. ఆవిడ హటాత్తుగ పోవడం చాలా మందికి బాధ కలిగించింది. "చాలా మంచి మనిషి. ఇబ్బందులు అన్నీ అయ్యి సుఖపడే కాలానికి మనిషే లేకుండా పోయింది. ఏమిటో రేపేం జరుగుతుందో మనకు తెలీదు కదా" అని స్మశాన వైరాగ్యం ప్రకటిస్తూ బయలు దేరారు బంధువులు. "జాగ్రత్త వాసూ, నాన్నగారికి ఈ వయసులో ఇది దెబ్బే! అందులోనూ మీ అమ్మలాంటి ఇల్లాలు పోవడం దానికి అతను తట్టుకోవడం చాలా కష్టం. ఆ కష్టాన్ని మరిపించి నాన్నగారి బాగోగులు పట్టించుకొనే బాధ్యత చెల్లిదీ, నీదీను. మీ అమ్మ తన ఆశయాలకి అనుగుణంగా పెంచింది మిమ్మల్ని. అవి ఆచరణలో ఉండేలా చూసుకోండి" కళ్ళు తుడుచుకుంటూ అంటున్న మేనత్త లక్ష్మి మాటలకు మౌనంగా తల ఊపాడు వాసు.

"చెల్లి ఏదిరా?" లోపలివైపుకి చెయ్యి చూపించాడు. "చూడు శైలా, ఇలా నువ్వు బాధపడుతూ కూర్చుంటే నాన్నని ఎవరు చూసుకుంటారు చెప్పు! కొంచెం ధైర్యం తెచ్చుకోండి. వదిన లేని లోటు ఇప్పట్లో సర్దుకోవడం కష్టమే! కానీ సమయాన్ని బట్టి మనుషులు ధైర్యం తెచ్చుకోవాలి" దగ్గరగా తీసుకొంటూ మేనత్త చెప్పిన మాటలకి నిశ్శబ్దంగా ఉండిపోయింది శైలజ.

అందరూ వెళ్ళిపోయాక ఇంకొంచెం చిన్నబోయింది యిల్లు. కలకలలాడుతూ, ఇల్లంతా తిరుగుతూ ఎవరికి ఏంకావాలో పద్ధతిగా చూసుకొనే విశాల లేదంటే నమ్మకం కలగకపోయినా అదినిజం! జీర్ణించుకోవాల్సిన విషయం. భగవంతుడు భావాతీతుడు గనుక ఎప్పుడు ఎవరి సమయం అయితే వాళ్ళని మాయం చేసేస్తాడు. మానవమాత్రులందరికి వెంటనే వాటికి అలవాటు పడటం సాధ్యం కాదుకదా.

దీపాలు పెట్టే వేళయింది. లేచి లైటు వేసాడు వాసు. అక్కడే పడక్కుర్చీలో కూర్చొని కళ్ళమీద చెయ్యి పెట్టుకొని ఉన్న తండ్రిని చూస్తే దుఃఖం ముంచుకు వచ్చింది. "నాన్నా! ....." ఏదో మాట్లాడాలని అనిపించినా ఏమీ మాట్లాడలేకపోయాడు వాసు. ఇంతలో కాఫీ తెచ్చింది శైలజ - "తాగండి". ఏమీ అనకుండా మౌనంగానే గ్లాసు అందుకొని తాగాడు శేఖరం. శేఖరం కళ్ళల్లో నీళ్ళు లేవు. కానీ ఏదో గడ్డ కట్టేసినట్లుగా ఉంది ముఖం. దుఃఖాన్ని కప్పిపుచ్చుతున్న ఆ మౌనం వెనుక ఏ తుఫాను ఉందో తెలియదు. కానీ పైకి మాత్రం ఏమీ కనపడటం లేదు. ఎందుకో తండ్రి పట్ల చాలా జాలిగా అనిపించింది వాసుకి. తండ్రి వీపు మీద చెయ్యి వేసి నిశ్శబ్దంగా నిలబడ్డాడు. తలతిప్పి కూడా చూడలేదు శేఖరం. అతని బాధ మాత్రం తెలుస్తోంది పిల్లలకి. కుర్చీ దగ్గరలోనే క్రింద కూర్చొంది శైలజ. తల్లి జ్ఞాపకాలతో కళ్ళు రెండూ నిండి పోతున్నాయి. ఆ అమ్మాయికి తండ్రిని బాధ పడకండి అని చెప్పడం ఎలాగో కూడా తెలియడం లేదు. వద్దంటే మానేసే విషయమా అది?

ఎవరికీ ఏమీ తినాలని అనిపించడం కానీ ఇంకొకళ్ళని తింటావా అని అడగాలని గానీ తట్టకుండానే తెల్లారిపోయింది. శేఖరం జీవితానికి విశాలాక్షి ఒక్క ఇల్లాలే కాదు. మార్గదర్శి కూడా. అతని గురించి పూర్తిగా తెలుసుకొని అర్థం చేసుకొని కావలిసినట్టుగా అన్నీ అమర్చి చింతలేని జీవితంగా మలిచింది. విశాలాక్షి లేకపోతే అతని జీవితం ఇంకొకలా గడిచి ఉండేది. ఆమె తనకి భార్యగా తోడు కావడం తనకో వరం అనుకునేవాడు. కానీ ఆమాట ఎప్పుడూ భార్యతో చెప్పలేదు. అతను తనకి అంత విలువ ఇస్తున్నాడని కానీ, మనస్సులో ఆరాధిస్తున్నాడని కానీ తెలియని విశాలాక్షి అప్పుడప్పుడు విరక్తిగా అనుకునేది "నేను బాధపడటమే కానీ ఎలా ఉంటే ఎవరికి కావాలి? ఇక్కడ ఎవరు గుర్తించాలి" అనుకుని లోలోపలే బాధ పడేది. మళ్ళీ "నేను ఎవరికోసమో చేయడం లేదుకదా! నా కుటుంబం కోసం, నా జీవితం కోసం శ్రమించటంలో అసంతృప్తి ఉండకూడదు" అనుకునేది. పిల్లల పెంపకం విషయంలో కూడా యధాలాపంగా ఉండేవాడు శేఖరం. విషయాల్ని లోతుగా ఆలోచించడం కానీ సమయస్ఫూర్తితో వెంటనే నిర్ణయాలు తీసుకోవడం కానీ చేతకాదు అతనికి. పెళ్ళి అయిన కొత్తల్లో ఉడుక్కొనేది విశాలాక్షి. 'హాయిగా ఎలా గడిపేస్తారో రోజులు ఏమీ పట్టించుకోకుండా' అనుకొనేది.

కాలం గడిచిన కొద్దీ అది అతని అమాయకత్వంగానూ, పెరిగిన విధంలోని పరిణితి లోపంగానూ అర్థం చేసుకుంది. పెరుగుతున్న పిల్లలకి కూడా తండ్రి పట్ల వ్యతిరేక భావాలు పెరగకుండా జాగ్రత్త పడింది. అందుకే పిల్లలకి తండ్రిపట్ల జాలితో కూడిన ప్రేమ ఏర్పడింది. ఆలోచిస్తున్నాడు వాసు- చిన్నప్పుడు తండ్రి చేస్తానని చెప్పి చెయ్యనివాటికి తాము బాధ పడకుండా తండ్రిని ఇంకోలా అనుకోకుండా "నాన్నగారికి ఏదో పని పడి ఉంటుందమ్మా లేకపోతే రాకుండా ఉండరుకదా" అని ఓసారి "నాన్నకి తలనొప్పి వచ్చింది కదా, ఇంకోసారి" అని చెప్పి ఊరడించేది. ఏ ఒక్క విషయంలోనూ లోపంగా తాము ఫీలవకుండా మానేజ్ చేసేది. ఇప్పుడు నాన్నగారికి కష్టమే! ఆలోచిస్తూ నిట్టూర్చాడు.

ఎవరికోసం ఆగని కాలం నడుస్తూనే ఉంటుంది. పది రోజులు ఆత్మీయుల పరామర్శలు, పలకరింపుల మధ్య గడచి పోయాయి. ఎవరి

బాధ్యతల్లోకి వాళ్ళు నెమ్మదిగా సర్దుకుంటున్నారు. బీరువాలోది కాగితమేదో కావాలన్న తండ్రికి ఇచ్చి బీరువా తాళం వేయబోయాడు వాసు. తల్లి చీర ఒకటి జారింది. తీసి పెట్టబోయిన వాసుకి అందులోంచి జారిన కవరు కనబడింది. చీర లోపల పెట్టి కవరు తీసి చూసాడు. చి. వాసుకి - ప్రేమతో అమ్మ అని రాశి ఉంది. ఆశ్చర్యపోతూ లోపలి గదిలోకి వెళ్ళి తలుపులువేసి కవరు చింపాడు. తల్లి తనకోసం రాసి ఉంచిన ఉత్తరం ఆతృతగా చదవడం ప్రారంభించాడు.

చి . వాసుకి,

ప్రేమతో అమ్మ. ఈ ఉత్తరం నీకు ఎప్పటికి అందుతుందో తెలీదు. కానీ త్వరలోనే చూస్తావని మనస్సుకి అనిపిస్తోంది. మీరు పెద్దవాళ్ళయ్యారు. మీతో కొన్ని విషయాలు మాట్లాడాలి. శారీరకంగానూ, మానసికంగానూ కూడా అలసిపోయిన నేను ఎక్కువ రోజులు బ్రతకనేమో అనిపిస్తోంది. నేను నీకు చెపుదామనుకున్న విషయానికి ఈ పద్ధతే మంచిదని తోచి ఉత్తరం రాస్తున్నాను. నా మనసు కనీసం పిల్లలతోనైనా పంచుకోవాలి. మనిషికి మనస్సు అనేది ఒకటి ఉంటుందని తెలీని వ్యక్తి నాన్న. అంటే మళ్ళీ తప్పుగా అర్థం చేసుకోకు. చెడ్డతనం వల్ల కాదు. తెలియని తనం వల్ల. మనిషి అవసరాలు జీవితాన్ని నడిపిస్తాయనేది ఆయన థీరీ. ఆ అవసరాలు తీరడానికి శ్రమించేసరికే కాలం సరిపోయే జీవనశైలి వాళ్ళ కుటుంబానిది. పుట్టిపెరిగిన వాతావరణం, పెంచే వ్యక్తుల మనస్తత్వం పిల్లలపై ఎంత ప్రభావం చూపిస్తాయో నాన్నని చూస్తే తెలుస్తుంది. మనసులు, అనుభూతులు, వాటి స్పందనలు ఇలాంటివేవీ తెలియవు. దీనికో చిన్న సంఘటన చెపుతాను. ఓసారి పొద్దుటే వర్షం. వంటింటి గుమ్మంలోంచి చూస్తే తెల్లగా ముద్దొస్తున్న చామంతులు గాలికి తలలూపుతూ నవ్వుతున్నట్లున్నాయి. మరువం, పారిజాతం పూలపరిమళం మధ్య మధ్యలో గాలితో పాటుగా వచ్చి పలకరించి పోతోంది. పెరట్లో కిటికీలోంచి ఏటవాలుగ పడుతున్న సూర్యకిరణాలు, వాటి మధ్య సుడులు తిరుగుతూ పొగలాగా మారుతున్న మంచు, ఎంతో అద్భుతంగా అనిపించి మైమరిచిపోయి బియ్యం గిన్నె చేత్తో పట్టుకొని నిలబడిపోయాను. "ఏం చేస్తున్నావు ఇంతసేపు" నాన్నగారి ప్రశ్నకి ఈ లోకంలోకి వచ్చిన నేను "చూడండి ఎంత అందంగా ఉందో....." ఏదో చెప్పబోయాను. "తొందరగా వంటకానీ టైమయిపోంతోంది. అందాలు తరువాత చూడొచ్చు" అంటూ కనీసం పెరటి వైపు చూపుకూడా మరల్చకుండా వీధిలోకి వెళ్ళిపోయారు. నాకు మనస్సులో ముల్లు గుచ్చుకుంది. చిన్నబోయిన మనసుతోనే పని పూర్తిచేసి వడ్డించాను. తినేసి ఆఫీసుకు వెళ్ళిపోయారు. నాలో వచ్చిన మార్పు కూడా ఆయన గమనించలేదు. మళ్ళీ పెరట్లోకి చూస్తే నాలాగే అక్కడా మూడ్ మారిపోయి ఉంది.

ఇలాంటివే ఎన్నో విషయాలు - చిన్న విషయాలుగా ఉండేవి - పట్టించుకుంటే చాలా పెద్ద విషయాలు. ఇన్నేళ్ళ అనుభవంలో ఎన్నో విషయాలుంటాయి. అన్నీ చెప్పలేను. నీకు ఈ ఉత్తరం ఎందుకు రాశానంటే నువ్వు కూడా మగాడివే. నీకూ ఒక భార్య ఉంటుంది. ఆమెకూ యిష్టాయిష్టాలూ, అభిప్రాయ అనుభూతులూ ఉంటాయి. అవి నిజాయితీగా అర్థం చేసుకునేందుకు ప్రయత్నించు. నీమీద అభిమానంతో తన ఇష్టాన్ని పక్కన పెట్టి నీకోసం ఏపనైనా చేయవచ్చు. చిన్న చిన్న విషయాల్లో అయితే ఫరవాలేదు. కానీ ఆమె వ్యక్తిత్వం దెబ్బతినకుండా చూసుకోవలిసిన బాధ్యత భర్తగా నీది.

బహుమతులకన్నా నీ మనసులో మంచి స్థానం ఇచ్చి, అలా ఇచ్చావన్న విషయం తెలిసేలా నీ ప్రవర్తన ఉండాలి. యధాలాపంగా బ్రతుకు ఈడ్చడానికీ, ప్రేమతో ఒక బంధంతో బ్రతకడంకీ ఆకాశానికీ, భూమికీ ఉన్నంత తేడా ఉంది. చిన్నప్పటిలాగే అమ్మ క్లాసు తీసుకుంటోందని అనుకోకు. నేను ఏంచెప్పినా, చేసినా మీ ఆనందం కోసమే!

ఎవరి జీవితం వారిదే కానీ అందరి జీవితాలూ ముడివేస్తూ బంధాలు పెంచేదే కుటుంబం. ఈ కుటుంబంలో అందరూ సరదాగానూ, సంతోషంతోనూ బ్రతకాలి. గదులకి అడ్డగోడలుంటాయి. కానీ మనసుల మధ్య ఉండకూడదు. చెల్లి, నువ్వు స్నేహితులు కూడా కనుక మీ బాంధవ్యాలగురించి నాకు ఏమీ బెంగలేదు. చెల్లికి కూడా ఈ ఉత్తరం చూపించు. నాన్నకి చూపించకు. ఇన్ని కబుర్లు చెప్పిన అమ్మ నాన్నగారిదగ్గర మళ్ళీ దాస్తోంది అనుకోకు. నాకు ఆయన గురించే బెంగ. అలాంటి తత్వంతో ఎలా బ్రతుకుతారా అని. ఇప్పుడీ వెర్రిమాట తెలిసి ఆయన చేసేదేం ఉంటుంది. ఇంకొంచెం బాధపడటం తప్ప. మీ ఇద్దరి భవిష్యత్తుకీ సంబంధించిన విషయం కనుక రాశాను.

మనసు చితికి అనారోగ్యంతో ఉన్నాను. ఎప్పుడు భగవంతుడి పిలుపో తెలీదు. నా తరువాత నాన్నని జాగ్రత్తగా చూసుకోండి. చచ్చిపోయాక లభించే పుణ్యలోకాల గురించి నాకు నమ్మకంలేదు. బ్రతికి ఉండగా చెయ్యలేకపోయిన, చేసే అవకాశం లేని పుణ్యకార్యం ఒకటి చెయ్యాలి. నాన్నకి ఎప్పుడో చెప్పాను నా కోరిక గురించి. నా శరీరం వైద్యవిద్యార్థులకి ఉపయోగపడాలి. అందుకే మెడికల్ కాలేజికి డొనేట్ చేయమని చెప్పాను. కళ్ళు కూడా ఐబ్యాంకు కి ఇవ్వమని చెప్పాను. జ్ఞాపకం ఉంటే చేస్తారు. లేకపోతే నేనేం చెయ్యలేను కదా! బ్రతికి ఉండగా మనకి మనంగా ఉపయోగపడే తాపత్రయాలతోనే కాలం గడిచి పోతుంది. అందుకని ప్రాణం పోయాక అయినా అందరికీ ఉపయోగపడాలని ఆశ! జీవితం దేవుడు మనిషికి ఇచ్చిన వరం. అంత విలువగానూ మనం గడపాలి. ఒకటి గుర్తుంచుకో. మనిషిని

చంపినవాడిని హంతకుడని ముద్రవేసి శిక్షించడానికి సెక్షన్‌లూ, శిక్షలూ ఉన్నాయి. కానీ ఒక వ్యక్తి ఆత్మనీ, వ్యక్తిత్వాన్ని ఎదగకుండా హత్యచేస్తే ఏ శిక్షాలేదు. ఆ మనిషి నోరు తెరచి చెపితేనేగానీ మూడోవ్యక్తికి తెలియదు. ఎంత చిత్రమైన జీవితాలో చూడు. ఇంకో విషయం. ఆడవాళ్ళకి ఒకరి భార్యగ, ఒకరి తల్లిగా, చెల్లిగా, బిడ్డగానే గుర్తింపు. చాలా మంది ఆడపిల్లలకు వాళ్ళు వాళ్ళుగా గుర్తింపబడటమే ఇష్టం. మగవాళ్ళు ఈ విషయం గుర్తించేదెప్పుడో మరి! అటువంటి గుర్తింపు దొరికిననాడు ఆడవాళ్ళు బీటలు వారిన మనసులతో 'పగిలిన బొమ్మలుగా' సంసారంలో తిరగక్కరలేదు. అయినా ఏం జరిగినా మన మంచికేనని పోజిటివ్‌గా ఆలోచిస్తూ ముందుకు అడుగు వేయడమే మన పని. ఇవేవి మనసులో పెట్టుకొని బాధపడకు. నీ భార్య బాధ పడకుండా చూసుకో. అందుకు రాశాను. మనోవ్యధకి మందు లేదు. అది లేకుండా బ్రతకడం నేర్చుకోండి. చిన్న చిన్న విషయాలకి కదలి పోకుండా ప్రాక్టికల్‌గా ఆలోచిస్తూ బ్రతకండి. మీకు ఆరోగ్యం, ఆశీస్సు, ఆనందాలతో చల్లగా జీవితాలు గడవాలని కోరుకుంటూ - ఉంటానేం - ప్రేమతో అమ్మ.

ఉత్తరం పూర్తి చేస్తూనే చిన్న పిల్లాడిలా బావురుమన్నాడు వాసు. చెల్లెల్ని పిలిచి ఉత్తరం ఇచ్చాడు. చదివి వెక్కి వెక్కి ఏడుస్తున్న శైలజని ఓదార్పుగా భుజం మీద తట్టాడు.

"ఊరుకో శైలా! నాన్నని నాతో వచ్చెయ్యమని చెప్తాను. నువ్వు కూడా అక్కడే ఉద్యోగం చూసుకుందువుగాని. అందరం అక్కడే ఉందాం." పడక కుర్చీలో నిశ్శబ్దంగా కూర్చున్న తండ్రిని చూస్తూ "నాన్నా రాత్రే ట్రయిన్. మీరూ, నేనూ, శైలా బయలుదేరుతున్నాం". "అదెలా కుదురుతుంది?" ఏదో అనబోయిన శేఖరాన్ని ఆపుతూ "ప్రస్తుతం అందరం వెళుతున్నాం నాన్నా. మిగిలినవన్నీ తరువాత ఆలోచిద్దాం. అమ్మ లేకుండా మిమ్మల్ని ఒంటరిగా వదిలేసి వెళ్ళలేను. నాకు శెలవు లేదు" తండ్రి చెయ్యి పట్టుకు చెప్పాడు. రాత్రికి బయలుదేరారు. వెనక్కి చూసిన శేఖరంకి చీకటిగా, నిశ్శబ్దంగా ఉన్న ఇల్లు చూడ్డానికి భయం వేసింది. శైలజకి మనసు స్తబ్దంగా, భావరహితంగా అయిపోయింది. వాసుకి ఆ ఇల్లు పగిలిన బొమ్మలా కనిపించింది. ముగ్గురి మనసుల్లోనూ విషాలే నిండిపోగా భారంగా ముందుకి నడిచారు.

---

## వంటా--వార్పూ ( Soy ఫ్లవర్ తో తెలుగు వంటలు ) 3

- పరిణం లక్ష్మీ ఎస్.రావు, Nanuet, N.Y.

5. సోయా ఫ్లవర్ తో రొట్టెలు (పుల్కాలు): 1 కప్పు సోయా ఫ్లవర్, 1/2 కప్పు గోధుమ పిండి, ఒక పించ్ వుప్పు. పైనచెప్పిన మూడూ తగినంత నీటితో కలపి ఒకdoughచేసి, 2-3 గంటలు వుంచండి. ఆ dough నుంచి lemon సైజ్ balls చేసి, వాటిని కావలసిన సైజుకి (5-6" ) రొట్టెలుగా రోలర్ తో పీట మీద వత్తి వుంచి, తగినంత వేడి చేసిన flat pan మీద వెయ్యండి. ఒక పక్క dry అవగానే, రెండోపక్కకి తిప్పి అటూdry అవగానే burner మీద పెట్టి blow అవనీండి (ఇదంతా 1 1/2 నిముషాలు పడ్తుంది). ఈ పుల్కాలను క్రింద వ్రాసిన కొత్త Mixed Vegetable కూరతో తింటే చాలా రుచిగావుంటుంది!

6. Mixed Vegetable Curry: 10 oz. pkg mixed vegetable (Frozen), 1.2 oz. half pint heavy cream, 1/2 onion, 1 middle size tomato, required amount of salt, chilli powder, cumin seed, mustard seed, turmeric and garam masala powder.

In a pan, put 2 tea spoons oil, keep it on the stove, add chopped onion, mustard seed & cumin seed, and fry them. Keep stirring until the onion becomes golden brown, add tomatoes and frozen mixed vegetables. Put 1/2 of the heavy cream, add salt and chilli powder. Cover to cook. After it is all cooked, put a pinch of garam masala, stir well and then after 2 minutes put off the stove. (a similar curry is very popular in U.P.)

7. Batura: 2 cups All Purpose Flower (can be mixed with a little soy flower), 1/8 tea spoon salt, 1 1/4 cup yogurt, enough oil to fry. Mix the flower with salt and yougurt like Puri dough. Keep for 4-5 hours. Set aside. Make the dough into big lemon size balls, roll them like Puri and deep fry them until golden brown & eat with Chole.

8. Chole: 10 oz. can Garbanzo/chick peas (cooked), 1 onion, 1 tomato, 1 green chilli, piece of ginger, 1/8 tea spoon mustard seed. Blend 1/2 onion, green chillies and ginger to a paste. Chop 1/2 onion to small pieces. In a pan fry mustard and cumin seeds in two tea spoons of oil and set aside. Take two spoons oil and fry the blended onion along with the chopped onion. When onions are fried add tomatoes and chick peas (drianed from can). Put 1/2 cup water, salt, 1/8 teaspoon chilli powder. Cover it and cook for about 8-10 minutes (keep stirring when it is cooking).

**Pediatric and Adolescent Care Associates**

## Ravi S. Chennapragada, MD, FAAP

Board Certified in Pediatrics
Experienced and individualized care

On site lactation nurse consultant services offered by

**Patricia Ellis, RN, MA, IBCLC**

Bridgewater Office Complex
676 Route 202-206 North, Building 2, Bridgewater, New Jersey
(Located 1.5 miles south of Sri Venkateswara (Balaji) Temple)

Call for daytime, evening, or weekend appointments (908) 927-1155

On call 24 hours a day, 7 days week for emergencies
Free pre-natal consultation, Most insurance plans accepted

**Attending Pediatrician at:**
Robert Wood Johnson University Hospital – New Brunswick, NJ
St. Peter's Medical Center – New Brunswick, NJ
JFK Medical Center – Edison, NJ
Somerset Medical Center – Somerville, NJ
Muhlenberg Regional Medical Center – Plainfield, NJ



# OMEGA TRAVELS

18 E. Harrison Place, Livingston, NJ 07039

Centrally located in New Jersey

**Professional Service**

**Plan your next trip with us!**

**Best Fares**

Call
**SHYLA**

TEL: (973) 992-0138 (973)-992-0143 FAX: (973)-992-5491
Email: Omegatravels@home.com Omegatravels@hotmail.com

**Visit: www.travelomega.com**

Call for emergency travel needs/passport service

# మిట్టపల్లాలు

- కాశీనాధుని రాధ

మాపేదోండ్లంటే దేవునిక్కూడా దయలేదు. లేకుంటే వర్సాలేకుండా యిట్లగ జంపుతడా? ఓగంగమ్మో! ఒక్క వాన గురిస్తే తిండి లేకుంటే మానె.... పిల్లోడిట్ల అన్నాయం గాకుండే గదా... ఓరి దేవుడో! నాపిల్లగాడు సచ్చిపోయిన్నాడో ..... నేనేటి చేతు న్రోయ్ దేవుడా!.... అని గుండెలు బాదుకుంటూ ఏడుస్తోంది... బస్ స్టాపు అనబడే ఒక చెట్టుకింద కూర్చున్న లచ్మక్క. రాయలసీమలో ఒక మారుమూలున్న లింగాపురం ఒక బస్టాండు ఉండ దగ్గంత ఊరుకాదు. అందుకనే ఒక మట్టి రోడ్డుని గవర్నమెంటు వాళ్ళు అతికష్టం మీద వేయించి, ఆర్.టి.సి వాళ్ళు దయాధర్మం తో ఏదో రెండు బస్సులు నడుపుతున్నారు.

అప్పుడే బారెడు పొద్దెక్కింది. బస్సు రావడానికి సరిగ్గా అయితే గంట, ఆర్.టి.సి. వాళ్ళ మూడ్ బావులేకపోతే రెండు గంటల పైనో టైముంది. "ఏంది జేత్తాం నోరు ముయ్యే" అంటూ విసుక్కుంటున్నాడు చంద్రాయుడు. మధ్యమధ్య కళ్ళు మూసుకుని, ఒంటి మీద తెలివిలేకుండా పడున్న పిల్లాడిని చూస్తూ వచ్చేకన్నీళ్ళని - ఆపుకుంటూ "నీ యవ్వ యెదవ బండింగా రాదేంటీ?" అనే మాటల కింద పైకి ఉబుకుతున్న బాధని నొక్కిపట్టేస్తున్నడు.

చంద్రాయుడి విసుగులు లచ్మక్క మీద మాత్రం ఏవీ పని చెయ్యడం లేదు. "చక్కంగున్న పిల్లోని మీద ఎవరి కన్ను పడినాదో ఏందో పీనుగల్లే పడి పోయినాడు ఎవోరికేం కీడు సేసినాడని ఈడి కిట్లగైంది నాయనో ...." అంటూ ఎడతెరపి లేకుండా శోకాలాపనలు పెడుతోంది.... మధ్య మధ్యలో బుర మీది కొంగు ముందుకి లాక్కుని అందులోనే చీదుకుంటూ..... ప్రక్కనే కూర్చున్న నాగమ్మ రావులక్క "ఏటి జేస్తవాదినా! దినాలు బాగలేకుంటే... ఊర్కూర్కో" అని ఓదారుస్తున్నారు. మరో నలుగురైదుగురు పెద్దలు పది పదిహేను మంది పిల్లలుతో రోడ్డంతా సందడిగా ఉంది. ఎవరికి తోచినట్టు వాళ్ళు తలోక మాట అంటున్నారు. "ఏదీ యాడ దగిలింది. అబ్బో పెద్దంగ తగిల్నయే దెబ్బలు" అంటూ తోసుకు చూస్తున్నారు రాముణ్ణి.

కాస్సేపటికి బస్సు వచ్చింది. రాముణ్ణి తీసుకుని చంద్రాయుడు, లచ్మక్క దాంట్లో ఎక్కి పట్నానికి బయల్దేరారు. బస్సు తలుపువేస్తు కండక్టరు విసుక్కుంటున్నా లెక్కచేయకుండా తలవతలికి పెట్టి పిల్లోండ్లని చూసుకోండక్కా! మేమొచ్చే తాల్కి ఏపొద్దవుతాదో ఏందో" అని ఇంకా రామక్కతో ఏదో చెప్పబోతుండగానే కండక్టర్ రైట్.. రైట్ అనడంతో బస్సు దుమ్ము రేపుకుంటూ వెళ్ళిపోయింది. ఇదే సుమీ నా సంపదన్నట్లు తుళ్ళి పడుతున్నట్టుంది ధూళి నిండిన రోడ్డు.

బస్సులో మళ్ళీ కదిలించారెవరో సంగతేంటని. దాంతో తిరిగి వర్షాలు కురిపించని దేవుణ్ణీ దయాదాక్షిణ్యాలు లేని మనుషుల్ని కూడా చేర్చి బస్సు ఊరు దాటింది కదా అనే ధైర్యంతో దుమ్మెత్తి పోసింది. కండక్టరు రెండు మూడు సార్లు గొడవ చెయ్యొద్దని చెప్పి చూసి మరి లాభం లేదని ఊరుకున్నాడు. ఎంత గొడవ పెట్టేస్తోందో అని మొహం చిట్లిస్తూ పేపరో పుస్తకమో అడ్డుపెట్టుకున్నారు నవనాగరికులం అనుకునేవాళ్ళు. ఒకళ్ళిద్దరు మాత్రం కురవని వానలకీ, తగిలిన దెబ్బలకీ ఎక్కడ చుట్టరికమా అని బుర్రగోక్కున్నారు. సరే మళ్ళీ చెప్పదా కథా కామీషూ అనే ధైర్యంతో కూర్చున్నారు. తరవాత నెమ్మది మీద లచ్మక్క స్వగతం కొంతా, చంద్రాయుడి కథనం కొంతా కలిపి టూకీగా కథ యిది.

చంద్రాయుడు లచ్మక్క లాంటి హరిజనులంతా ఊరికి చివర్నున్న హరిజనవాడలో ఉంటారు. వాళ్ళకున్నది ఒకే ఒక నీటి సదుపాయం.... పంచాయతీ వాళ్ళు వేయించిన బోరింగు. అంతకు ముందు రెండు బావులుండేవి..... అంటే ఇప్పుడు లేవని కాదు. కాని వాటిలో నీళ్ళు మాత్రం లేవు.

రెండురోజుల్ల క్రితం వాడలో ఆడాళ్ళందరి నోటా ఒకేమాట "ఎదవ నాయాండ్లెవరో బోరింగిరిసి పెట్టినారు. నీళ్ళకి యాటికి బోవాల్న. దొంగెదవలకి యారే పనేం సిక్కనట్టుంది" అంటూ.... సమాజంలో సమర్ధత పరపతి లేని జనాభా వాళ్ళది. వెయ్యి గుళ్ళ పూజారి వి.డి.ఓ.ని పట్టుకోవడం వాళ్ళ తరంగాదు. ఒకవేళ పట్టినా వాడి జేబు పట్టేంత డబ్బు ఇవ్వటం కూడా వాళ్ళకి చేతకాని పనే. అందుకని ఊళ్ళో ఉన్న మోతుబరి ఒకతన్ని బతిమాలి దూరంగా ఉన్న తోటలో మోటారు వేయించుకుని కాలవలో వచ్చే నీరు తెచ్చుకుంటున్నారు. కూలి నాలికి వెళ్ళకపోతే బువ్వ నోటిదాకా రాదు. పిల్లల్ని పంపాలంటే తోట చాలా దూరం. అందుకనే ఊరు తెల్లారక ముందే ఆడాళ్ళు బయల్దేరి నీళ్ళు తెచ్చు కుంటున్నారు.

పాపం రోజు లచ్మక్క పొద్దుటే నీళ్ళు తెచ్చి కుండనింపి, అన్నం వండి కూలికి బయల్దేరింది. పోతూ పోతూ "ఒరే పిల్లగాడా గంగుల్ని జూస్కో సన్నోడు భద్రంరా. మర్చినాను నీల్లు బోల్లించే వోరే నరుకుతా.

రేపటిదంక అయ్యే నీళ్ళు.... " అంటూ గుడిసె ముందు గోలీలాడుతున్న ఎనిమిదేళ్ళ రాముణ్ణి హెచ్చరిస్తూ కదిలింది.

తల్లి కనుమరుక్కాగానే రాముడు నాలుగేళ్ళ గంగుల్ని చెయ్యట్టుకుని లాగుతూ ఒంటిమీద గుడ్డముక్కైనాలేని రెండేళ్ళ సిన్నోణ్ణి చంకనేసుకుని కారుతున్న ముక్కుని చొక్కా చేతికి రాసుకుంటూ స్కూలువైపుకి నడిచాడు. వాడి జేబులో పొద్దుటే వాళ్ళయ్య ఇచ్చిన అర్ధరూపాయి బిళ్ళ కదుల్తోంది. ఏం కొనుక్కోవాలా అన్న ఆలోచన బుఱ్ఱలో తొలిచేస్తుండటం చేత కాబోలు మధ్యమధ్యలో బుఱ్ఱ గోక్కుంటూ అడుగులేస్తున్నాడు. బోలెడంత ఆలోచించేసి చివరకి స్కూలు చేరుకుని అవ్వ దగ్గర వేరు శనలక్కాయలు కొనుక్కుని కాస్సేపు అటూ ఇటూ తిరిగి తిండి వేళకి ఇల్లు చేరుకున్నాడు. తడికె కొక్కెం తీసి లోపలికి అడుగెట్టాడో లేదో తిప్పన్న రోజూకుంటూ వచ్చి ఒరే రామన్నా! బిరీనకూడు దిని రారా చిల్లంగోటికి మన జతగాళ్ళంత రెడీగున్నారు వస్తుండవుగదా" అంటూ ఒక్క అరుపు అరిచి పరుగులంకించుకున్నాడు.

అందరూ రెడీగా ఉంటే తనదేగా ఆలశ్యం. తమ్ముళ్ళిద్దరికీ అన్నం పెట్టి తను తిని వెళ్ళాలి. ఈ లోపున చిల్లాకట్టె తీసి పెట్టు కోవాలి. అనుకోవటమేమిటి వెంటనే చూరులోంచి దాన్ని లాగి సిద్ధంగా ఉంచాడు. కుండలోంచి నీళ్ళు ముంచి, సిల్వరుచిప్పల్లో ఇద్దరికీ పెట్టి తనూ పెట్టుకుని ఆదరాబాదరా నోట కుక్కుకున్నాడు. పిల్లలిద్దర్నీ పెట్టవలసినంత హడావుడి పెట్టాడు. మధ్యలో చంటివాడికి రెండు తగిలించాడు కూడా. ఎలాగైతేనేం తడికె చిలుకు వేసి చంటివాడిని చూస్తూండమని తమ్ముడికి చెప్పి నాలుగిళ్ళివతలున్న చెట్టుకిందకి పరుగెత్తాడు.

ఆట మంచి రస పట్టులో వుండగా బోర్ వెల్ వేసేవాళ్ళు వచ్చేరనే వార్త వాడంతా తెలిసిపోయింది. దాంతో రాముడు, మిత్రబృందం ఆట కట్టేసి అక్కడికి చేరుకున్నారు. రిగ్ వేస్తుంటే వచ్చే మిషన్ శబ్దం వాళ్ళ చెవులకి శంకరాభరణం పాటలకంటె ఇంపుగా వుంది. మధ్యలో ఎవరో ముసిలాళ్ళు వచ్చిపాడైన బోరింగు రిపేరు గుఱించి అడిగారు. కాని అది మాకు తెలియదన్నారు వాళ్ళు. ఎంతసేపు అక్కడనిలబడ్డాడో రాముడికి గుర్తులేదు. "రాముడూ! నువ్వు యాడికి బోయినావో అని అమ్మ అరుస్తుండాది. పోరా పోరా బలే జూసినావులె" అన్న మాటలు విని స్పృహలోకి వచ్చి దౌడు తీసాడు ఇంటికేసి.

తల్లి తిట్లు అల్లంత దూరానికే విన.బడుతున్నాయి. తిట్లన్నీ తనకే అనని తెలుసు. తమ్ముళ్ళనిద్దరిని వదిలేసి పోయినందుకేమో నని బికుబిక్కు లాడుతూ ఇంట్లోకి అడుగెట్టాడో లేదో లచ్మక్క వాడి జుత్తు పట్టుకుని వీపు మీద నాలుగు వడ్డించింది. ఊపిరి పీల్చుకోనీ కుండా బాదేసింది. "ఎదవ నీళ్ళంత ఇట్ట పారబోసినావు రేతి కూడు ఏడ్సుంచాస్తదనుకుండవు సచ్చినోడా! నిన్ను ఈపొద్దు నరికేత్తానురా! ఎదవనాయాలా" అని తిట్లు దెబ్బలు సమానంగా పెడుతోంది లచ్మక్క దెబ్బల ఉధృతం తగ్గిన తర్వాత రాముడు కుండ పక్కనే పడున్న బొంగరం చూసి వెంటనే "సిన్నోడు బొంగరంతో కుండబగలేసినడు, నేను పగలెయ్యలేదు" అని తన నిర్దోషిత్వాన్ని నిరూపించుకోవాలని ప్రయత్నించాడు. అసలే కోపం మీదున్న లచ్మక్క "ఏందిరా నువ్వు జేసింది గాక నోరులేనోడి మీదెస్తుండవురా. యెదవాని పోరా ఈ పొద్దు నీళ్ళాడినుండి వస్తయిరా. కడవనీళ్ళు కొండ్రాకుంటే నీకు కూడె బెట్టేది లేదు" అంటూ వాణ్ణి బయటికి తోసింది.... అసహాయతతో వచ్చిన కోపం పట్టలేక.

కింద పడ్డ రాముడికి చెయ్యి దోక్కు పోయింది. కాని వాడిప్పుడు దాన్ని పట్టించుకునే స్థితిలో లేడు. పొద్దుట ఆదరాబాద రాగా నాలుగు మెతుకులు తిన్నాడు. ఆటల ధ్యాసలో పడి ఇంతసేపూ తెలియలేదుగాని కడుపులో ఆకలి మండుతోంది. వాడికి తల్లికోపం సంగతి బాగా తెలుసు. నీళ్ళు తేందే అన్నం పెట్టదు. ఇనపకడవ చేత్తో పట్టుకుని నీళ్ళెక్కడినుంచి తేవడమా అని ఆలోచించాడు. పొద్దుట వాడవాళ్ళు వెళ్ళే తోటకి ఇప్పుడు వెళ్ళి లాభంలేదు. చీకటి పడ్డాక మిషను వెయ్యరు. ఇంకేం చెయ్యాలి? ఊళ్ళోకెళ్ళి నాలుగైదు చోట్ల బావుల దగ్గర నీళ్ళు తోడుకుంటున్న వాళ్ళని అడిగాడు. ఎవరూ వాడిమాట వినిపించుకోలేదు. ఏం చేస్తారు. వాళ్ళే బావుల్లో నీళ్ళూరక వంతుల ప్రకారం తోడుకోవటంలో దెబ్బలాడుకు ఛస్తున్నారు. పోనీ కరణంగారింటికి వెళ్తే అన్న ఊహ వచ్చింది. ఊళ్ళో బావులన్నీ ఎండినా వాళ్ళ బావిలో నీళ్ళుంటాయి. కాని అక్కడికి వెళ్ళాలంటే భయం. కరణంగారు గాని ఆయన భార్యగాని తనని ఆచుట్టుపక్కల చూస్తే అమ్మ బాబోయ్ ఇంకేమైనా ఉందా చంపేస్తారు. లాభంలేదు అనుకున్నాడు. బాగా చీకటి పడిపోయింది. పోనీ ఇంటికెళిపోతే... కాని తల్లి కోపం, తప్పతాగి వచ్చే తండ్రి గుర్తుకు రాగానే వాడికి నీరసం రెట్టింపు అయింది. ఒక పనిచేస్తే సరి స్కూల్లో చదువు కుంటున్న కరణంగారి పిల్లలు మంచివాళ్ళే పెద్దవాళ్ళ కంటపడకుండా వాళ్ళనడిగితే పోస్తారు అని అనుకున్నాడు.

కరణంగారింటి పెరటివైపున బాగా సందడిగాఉంది. భోజనాలవు తున్నట్లున్నాయి పనివాళ్ళుకాబోలు బావి దగ్గర నీళ్ళుతోడుతున్న ట్టున్నారు. చీకట్లో కనబడ్డంలేదు. దడికట్టిన తడికని ఆనుకుని కూర్చున్నాడు రాముడు. ఆకలి ఎక్కువగా ఉండడం చేత నీరసంగా అనిపించి కాస్సేపు కళ్ళు మూసుకున్నాడో లేదో మగత కమ్మేసింది.

తెలివొచ్చి ఉలిక్కిపడి లేచాడు. అప్పటికే రాత్రి బాగా పొద్దుపోయి నట్టుంది. టైమెంతై ఉంటుందో రాముడికి తెలియడంలేదు. ఎక్కడా సద్దుసవ్వడీ లేదు. కరణంగారింట్లో అంతా పడుకున్నారు. హఠాత్తుగా మేలుకున్న రాముడికి దుఃఖం ముంచుకొచ్చింది. ఆకలితో కడుపు నకనకలాడి పోతోంది. దాహంతో నోరెండిపోతోంది.

అసలు తను అనుకున్నదొకటి అయింది మరొకటి. ఇప్పుడు నీళ్ళెవరిని అడగడం. హఠాత్తుగా ఆకలి గుర్తుకొచ్చింది. అప్పుడే ఇంటికెళ్ళుంటే తల్లి కొట్టోతిట్టో అన్నం పెట్టేది. అసలు గొంతుకలో గుక్కెడు నీళ్ళు పడందే అడుగు దూరం కూడా నడవలేననుకున్నాడు. ఎలాగో ధైర్యం చేసి తడిక తోసుకుని అడుగులో అడుగేస్తూ బావి దగ్గరకి వెళ్ళాడు. గుడ్డి వెన్నెల్లో చాంతాడు కన్పడుతోంది. ఊపిరి బిగబట్టి బిందెకి తాడు తగిలించి బావిలోకి జార విడిచాడు. సరిగ్గా రెండు బారలు లాగేడో లేదో... "ఎవడ్రా బావి దగ్గర?" అంటూ కేకేసారు కరణంగారు. దాంతో రాముడి గుండె గుభేలు మంది. బిందె వదిలేసి ఎలా పారిపోవాలా అని ఒక్క క్షణం ఆలోచించేలోపునే పనివాడు రాముణ్ణి ఒడిసి పట్టుకున్నాడు. కరణంగారు తక్కిన పనివాళ్ళు అక్కడికి చేరి పోయారు. దీపం పట్టుకున్న పనివాడు రాముణ్ణి చూసి నిర్ఘాంతపోయి ..... "మన మాదిగ చంద్రాయుడి కొడుకొండయ్యా" అన్నాడు భయపడుతూ "ఎంత ధైర్యం రా నీకు బావి ముట్టుకుని మైల జేస్తావా? బుద్ధొచ్చేటట్లు చావగొట్టండిరా మాదిగ వెధవని. సున్నంలోకి ఎముక మిగలకుండా తన్నండి" అని ఆవేశం పట్టలేక చిందులేసారు కరణంగారు. "దొంగనాయాలా! నీకిట్టబుద్దెట్టగ బుట్టిందిరా" అంటూ పనివాళ్ళుకొట్టటం మొదలెట్టారు. ఈగొడవకి ఇరుగుపొరుగూ తొంగిచూసారు. చిన్న కుర్రాణ్ణి పట్టుకుని పశువుని బాదినట్టు కొడుతుంటే వద్దనే ధైర్యం ఎవరికీ లేకపోయింది. పొద్దుట్నుంచి తిండీ తిప్పలు లేని రాముడు తెలివితప్పి పడిపోయాడు. వాణ్ణి కర్రతో కదిపి కరణంగారు "వెధవ్వేషాలేస్తున్నాడు. బయటికీడ్చె య్యండిరా" అని ఆజ్ఞ పారేసి తిట్టుకుంటూ లోపలికి నడిచారు.

అయినా వెధవకి ఇదేం పోయేకాలం... అంత ఆచారపరులింట్లో దూరి బావి మైల పరుస్తాడా? అయిన ఈ రోజుల్లో పెద్దా చిన్నా తారతమ్యం బొత్తిగా లేకుండా పోతోంది .... బరి తెగించి పోతున్నారు. ఏదేవైన పిల్లాణ్ణి అంతలా కొట్టకుండా ఉండాల్సిందేమో... ఇలా సాగిపోతున్నాయి వ్యాఖ్యానాలు. ఏవే టైమెంత అంటూ కేకేసారు కరణంగారు. రెండైందన్న శ్రీమతి సమాధానం విని "పొద్దుటే లేచి బ్రాహ్మణ్ణి కనుక్కోవాలి. బావిలో నీళ్ళు అలాగే తోడుకుంటే ఊళ్ళో వాళ్ళు మన ప్రాణాలు తోడేస్తారు." అని తను ఇతరుల ప్రాణాలు తీస్తునాడో లేక వాళ్ళు తన ప్రాణాలు తీస్తునారో తెలియని కరణంగారు నడుం వాల్చారు.

రాత్రి పొద్దుగునికిన దగ్గరనుంచి లచ్మక్క కాస్సేపు తిట్టుకుని ఇంతలో తాగొచ్చిన మొగుడిచేత నిష్కారణంగా తన్నులు తిని, పైన పిల్లాడి గురించి బాధ పడ్డా చిట్టచివరికి ఎవరిగుడిసెలోనో పడుకునుంటాడు, పొద్దుటే వస్తాడులే అనుకుని నడుం వాల్చింది. మర్నాడు రాముడి సంగతి ఊరంతా గుప్పుమంది.

నాల్రోజుల తరవాత రాముణ్ణి తీసుకుని చంద్రాయుడు లచ్మక్క బస్సుదిగుతున్నారు. రోజు అక్టోబరు రెండని గాని, తమలాంటి వాళ్ళకోసం ఎంతో పాటు పడ్డ మహాత్ముడి పుట్టిన రోజని గాని వాళ్ళకి తెలియదు. దోవలో పరామర్శ చేస్తున్నవాళ్ళకి మెటికలు విరుస్తూ మరెన్నో రకాలుగా అభినయం చేస్తూ ఏదో చెప్పుకొస్తోంది లచ్మక్క. సరిగ్గా అదే టైముకి బి.డి.ఓ. తదితరుల బలవంతం మీద మైకు ముందు నిలబడ్డ కరణంగారు అసందర్భప్రలాపం గా స్టేజి మీదున్న పెద్దల్ని పొగిడేసి "గాంధీగారు అంటే ఎవరు? మన జాతి పిత. ముఖ్యంగా వారు గొప్ప మహనీయులు. అస్పృశ్యతని తొలగించా లన్నారు. అంటరాని వాళ్ళని హరిజనులన్నారు. వాళ్ళని జీవితాలని బాగు పరచటంకోసం, వెలుగులోకి తేవడం కోసం ఎన్నెన్నో పథకాలు ఆనాడు, ఈనాడు కూడ మన గవర్నమెంటు వాళ్ళు వేస్తున్నారు. కాబట్టి ఇప్పుడు ముఖ్యంగా చెప్పొచ్చేదేమి టంటే ...... " ఇలా సాగిపోతోంది ఆయన వాగ్ధోరణి. మొన్ననే చంద్రాయుడి కొడుకుని చావ బాదించి, ఇంతలోనే గాంధీగారి ఆదర్శాల గురించి బల్లగుద్ది వక్కాణిస్తున్నాడేమిటి అని చెవులు కొరుకున్న జనం లేకపోలేదు వింటున్నవాళ్ళలో.

చంద్రాయుడు దోవన పోయేవాళ్ళెవరినో ఏందన్నా ఇస్కూలుకాడ? అని అడిగాడు. "మీటింగవుతుండాది. కరణం బలే చెప్తాడన్నా మీటింగు" అంటూ కదిలిపోయాడా మనిషి. గుడిసె తలుపు తీసుకుని లోపలికెళ్ళిన లచ్మక్క కడవ చంకనేసుకుని "ఇదో నీకేనయ్య చెప్తాండేది సోములు మామింటికి బోయి నూకలు కొండ్రా" అని మొగుడికి పురమాయించి ఏదో గొణుక్కుంటూ తోటకేసి నడిచింది.

ఆనాడు సత్యాగ్రహం చేసి జాతికి స్వాతంత్ర్యం సంపాదించేను కాని ఇప్పుడుండి ఉంటే ఈ మిట్టపల్లాలని సరిచేయగలిగే వాడినా అన్న ఆలోచనతో కాబోలు వణికినట్టుగా గాలికి ఊగింది గుడిసెలో రాటకి రాముడెప్పుడో సంపాదించి వేలాడదీసిన గాంధీగారి కేలండరు.

# This Page is Sponsored by IMMEDIATE CARE PSYCHIATRIC CENTER

## What is ICPC?

It is a psychiatric outpatient facility, which provides immediate psychiatric treatment for children, adolescents, adults and geriatrics with psychiatric disorders. ICPC services are provided by expert psychiatrists who are ready to assist you promptly. Let us help you explore what is keeping you from enjoying life.

## Feel the difference!

Crisis stabilization: We have a 24-hour answering service in the event of an emergency, Referral Services. Our competent billing department can assist you with insurance reimbursement and payment schedules. WE CARE!

Telephone: (973) 335-9909
Fax: (973) 335-9910
www.DrToPatient.com/DrSRao

## SERVICES

CHILD, ADOLESCENT, ADULT, GERIATRIC
PSYCHIATRIC EVALUATION
&
PHARMACOLOGICAL MANAGEMENT
TREATMENTS/THERAPY
OBSESSIVE COMPULSIVE
MANIAC DEPRESSIVE (BIPOLAR)
PHOBIAS
PANIC DISORDERS
GENERALIZED ANXIETY
POST-TRAUMATIC
POSTPARTUM DEPRESSION
AFFECTIVE DISORDERS
ALZHEIMER/DEMENTIA
Srinivasa K. Rao M.D.,
Psychiatry
Immediate Care Psychiatric Center
28 Hill Road
Parsippany, NJ 07054


## THE PHOTOGRAPH

**- Madhavi Bhavaraju, Visakhapatnam**

'Dum, dum, dum, tuk, tuk, tuk, da dum, dum, dum' and that was an awful beginning of a long awaited and an endearing winter Sunday. The calling bell ringing like an hourly musical marked the arrival and departure of the milk maid, the servant maid and the cook. The telephone receiver deliberately placed on the neighboring television stand, the cell phone programmed to say 'the subscriber you are trying to reach is currently busy-please call again later', having woven a cocoon with the woolen rug lest cold air crept in and with the illuminating sun rays absorbed by the canopy of mango trees- it was a Herculean task for me to overcome the lethargy and wake up at least by 9.00 a.m. Every minute that could be stolen to keep the eyes closed gave such bliss only to be subsequently shattered by those alarming noisy drum beats.

'Not now, not again!', the drum beat was the calm before a storm of an audile chaos. It was the *gangireddu* man. As if half way through hibernation, he appeared from nowhere at that festive time of *Sankranti*. It was a duo that stood at my doorstep who came on that unfortunate yet fortunate morning - a man called *Ramadasu* and an ox *Ramudu* who came for money, rice or clothes. *Ramadasu* has a drum hanging down his neck and a *shehnai* slinging down his shoulder. After the drum beats it was this *shehnai* out of which the amateur forces air producing high volume, high pitched, ill tuned, baseless noises no way different from the horns at a traffic jam and which includes *Tyagaraja kirtanas* to film songs all of which sound like a fast cricket commentary heard on the radio.

It was this play of *shehnai* that I could not bear to hear and I made a desperate attempt to get out of bed, fetch a few coins and put an end to the morning *ragaa* that was likely to have begun had I not rushed. But all drowsiness vanished at the very sight of this delightful duo. *Ramadasu* was a dark, puny man, five feet tall, with a thick mustache curled upwards at the ends. Unlike the dusty tattered clothed, he gleamed in a red turban, a bright yellow *bottu* on his dark skin, studded ears, a black coat that aged into grey and a white dhoti. The drum and the *shehnai* were neatly enclosed in pink nylon cloth bags.

*Ramudu* was absolutely majestic. It was more than the usual three and a half to four feet tall. It was over five feet with pointed horns concave inside painted green, forehead with a big *kumkum bottu*, a large nose ring across the septum, tiny bells adorning the head from ear to ear and a garland of yellow chrysanthemums and brilliant orange marigolds around the neck. A rich mirror laden resplendent blue fabric extending over the hump from nape to tail elegantly contrasted the hay colored skin. It was very different from the usual brown to dull red rags that pile up on the hump. The tail had golden tassels twined around it and the hooves painted yellow were bejeweled with *gajjalu* that jingled at slightest movement.

Enchanted at the sight, I fetched my handicam. *Ramudu* was not only awesome like the temple elephant but was also a messenger of God. With alert ears and deep shining eyes it responds to *Ramadasu's* question 'In the name of *Simhadri Appanna*, *Ramudu* tell me if *Amma* will get a good husband', by nodding up and down when all the bells tinkle in melody. A positive nod follows a volley of questions that predict our well being. It also gave a handshake, stood on a one foot wide stool with all four legs on it and after accepting the offerings bowed with its head stooped low and the forelegs bent. It was marvelous. I took a few photographs and mailed them to my cousin in America on a very casual note.

*Ramadasu* came the very next day. He waited patiently at the gate and finally asked '*Amma* photo?' I told him to come some other time later. He was there the next day too – intent, ardent look in his eyes. I looked at him, uneasily smiled and left for my office. Day three- he opened the gate for me and we exchanged looks that conveyed everything. Day four- morning was as usual but I was shocked to see him at the very place when I returned in the evening. Day five- I dreamt of this man permanently glued to my gate like a scarecrow and woke up startled. It was a momentary relief but only to find him this time at the end of our lane with the same smile and the same yearning. That was the limit. I was curt enough to get rid of him and chided myself for having taken a photograph in the first place. He was a pest but I had a soft corner for him. After all some one taking his photograph must be a matter of great recognition, pride and honor to him.

Sunday again, my special Sunday it was indeed. I woke up at 9.00 a.m. My maid brought me a parcel which made me curious. I broke into laughter out of amused disbelief at its contents. It was the photo of *Ramudu* on the cover page of a Telugu magazine and some more of its photos in various poses. There was a letter from my cousin 'Check this out buddy! I tried to contact you on phone but in vain. The photos that you sent last week stole the show at the cultural rejuvenation week organized by our Telugu Association. These photos will be printed as greeting cards and might be on calendars too. You are the master behind it. Congratulations!' I rejoiced.

And *Ramadasu*? I felt guilty. I had no means to contact him. I pitied him for his unabated craving for the photographs in spite of constant rude denial in procurement of his possession, his livelihood, his right and his art. I realized that my dose of chiding was low because two days later he was back there at my gate. I was elated to see him and hurried inside to get the envelope containing the photos.

Before I could utter a word, *Ramadasu* desperately pleaded '*Amma* please *amma*. Give me at least one photo. I beg you. I don't want money or clothes. Please *amma*.' I put the envelope in his hand, too anxious to tell him about the greatness of his custom, his *Ramudu*, India, America, dying traditions, impact on art - but his prayers continued. I interrupted and told him, 'These are for you. But why are you so desperate to have them?'

His puny form shrunk further in shyness, innocently blushing, looking at the ground and scratching his head, he feebly replied '*Amma,* I'm planning to get married, so......'

***


**Bayshore Ophthalmology, LLC**

**Surekha Collur, MD, FRCS**

**Board Certified Ophthalmologist**

**Fellowship Trained in Glaucoma**

**Introducing Our New Associate**

**Christopher Lutz, OD**

**Therapeutic Optometrist**

**CATARACT * GLAUCOMA * EYELIDS**

**LASIK/PRK * MULTIFOCAL LENS IMPLANTS**

**Visit Our Onsite Optical Shop**

**Payment Plans for Lasik**

**Evening Hours and Saturdays**

**www.bayshoreophthalmology.com**

**721 North Beers Street, Holmdel (732) 264-6464**

**620 Shrewbury Ave, Tinton Falls (732) 842-2288**


Make every moment precious.
SONA
JEWELERS
GIA
TACORI
16, Marconi Avenue, Iselin, New Jersey - 08830. Tel : 732 - 2832607, 2832501. Fax : 732 -2837383. E-mail : info@sonajewelers.com Website : www. sonajewelers.com

# నా జ్ఞాపకాలలో సంక్రాంతి

-- వైదేహి శశిధర్

ఎప్పటి సంక్రాంతి -- తలచుకుంటేనే మనసు జ్ఞాపకాల పల్లకీ లో ఊయలలూగుతుంది. నాకు బహుశా సంక్రాంతి తాలూకు ప్రధమ జ్ఞాపకం అయిదేళ్ళపుడు కాబోలు.. మా ఇంటిలో సంక్రాంతి సంరంభం ధనుర్మాసంలో మొదలౌతుంది. అన్నింటి కంటే ముందు గుర్తు వచ్చేది తెల్లవారుఝామున మా అమ్మగారు చేసిన ప్రసాదాలు. ప్రతి రోజూ పులిహోర, లేదా చక్రపొంగలి లాంటి ప్రసాదాలు ఆనెలంతా చేసేవారు. ఉదయాన్నే మా అమ్మ గారు చదివే విష్ణుసహస్రనామాన్ని అల్లుకుని గాలిలో తేలే అగరువత్తుల ధూపాన్ని చుట్టుకున్న చేమంతి, గులాబుల సౌరభంతో పాటు వింతగా కలిసిపోయిన కర్పూరం, యేలకులు, చక్రపొంగలుల సమ్మిళిత సువాసనలతో నిద్ర లేవటం ఓ అపురూపమైన అనుభవం. ధనుర్మాసంలో మరో విశేషం రంగవల్లులు. ప్రతి ఇంటి ముంగిలిలోనూ తెల్లనిపావురాలు వాలినట్లు ముగ్గులు పెట్టి ఉండేవి. మరికొన్నిలోగిళ్ళలో పచ్చని రామచిలకలో, ఎర్రమందారాలో, పసుపు భరిణల బంతి పూలో అన్నట్లు రంగ వల్లులు తీర్చిదిద్ది చూడ ముచ్చటగా ఉండేవి. అన్నట్లు నాకు కేవలం చూసి అనందించటమే తెలుసు. మా చెల్లి మాత్రం ప్రతిరోజూ మా ఇంటి ముంగిలిని రంగురంగుల కలల రంగవల్లులతో ముస్తాబు చేస్తూ ఉండేది.

ధనుర్మాసంలో వాతావరణం చల్లగా సౌఖ్యంగా ఉంటుంది. ముఖ్యంగా గుంటూరు వాళ్ళకి ధనుర్మాసం ఇంక కొన్నాళ్ళు ఉంటే బావుండుననిపిస్తూ ఉంటుంది. సంక్రాంతి సెలవులివ్వగానే రెక్కలు కట్టుకుని నర్సరావుపేటలో వాలే వాళ్ళం. అది మా అమ్మమ్మ గారి ఊరు. అంతేకాదు మా నాన్నగారు చదువుకున్న ఊరు. నర్సరావుపేట అనగానే ఫెళ్ళున కాసే ఎండ, గులకరాళ్ళ నేల, తియ్యని నీరు, పచ్చని తంగేడు పూలతో నిండిన చెట్లు, కోటప్ప కొండ గుడి, కజిన్స్‌తో, ఫ్రెండ్స్‌తో హడావుడిగా ఉండేది. వెళ్ళినప్పుడల్లా ఇంటి ముందు రిక్షా దిగగానే పరుగున వెనకనుండే పెద్ద వేప చెట్టు దగ్గరకి పరిగెట్టే వారం. చెట్టుకొమ్మలకి ఉయ్యాల వేసి ఊగేవారం. ఏమీ తోచకపోతే చెట్టు కింద నవారు మంచం మీద వాలి గోరువంకలు, పిచుకలు, చిలకలు చేసే సందడి చూస్తూ నిద్రలోకి జారుకునే వాళ్ళం.

సంక్రాంతి అనగానే మెదిలే అందమైన దృశ్యాలలో మొదటిది భోగిమంటలు. తెల్లవారు ఝామున సన్నగా వణికించే చలిలో, దూరంగా వైష్ణవాలయం లోంచి వినబడే తిరుప్పావై అలలు అలలు గా తేలుతూ శ్రావ్యంగా చెవులకు సోకుతుంటే, నిద్రమత్తు పూర్తిగా వీడని కనురెప్పలని బరువుగా తెరుస్తూ, ఇంటిముందు మా అన్నయ్య వెలిగించిన భోగిమంటలు చుట్టూ వెచ్చని చలి కాగుతూ, రేకులు రేకులుగా నారింజ రంగులో వంద కమలాలు విచ్చుకున్నట్లు సాగి, ఉన్నట్లుండి పొంగే సముద్రపు అలలలా ఉవ్వెత్తున ఎగసి, అంత లోనే చల్లారిన కోపపు తెరలా సన్నగిల్లి, మరో గాలి వీచిక తాకగానే గాయపడ్డ వీరుని పౌరుషంలా ప్రజ్వరిల్లి, పూచిన మోదుగుల్లా, విచ్చిన దానిమ్మ మొగ్గల్లా, పండిన గోరింటాకు చేతులపై పగడమై, చెంపలపై వెచ్చని కెంపులై ప్రతిఫలించి, కళ్ళల్లో సౌఖ్యపు దివిటీలు వెలిగించి, ఫాలం పై పారిజాతపు పుప్పొడై పరచుకుని, ముంగురుల చివర్లలో బంగారపు తీగలై మెరిసే భోగిమంటలు నా బాల్యపు జ్ఞాపకాల పుటలలో పరిమళించే పొగడ దండలు..

భోగి రోజు అక్కడి పట్టాభిరామస్వామి వారి అలయంలో మా అవ్వ గారి పేర మోహినీ ఉత్సవం జరుగుతుంది. రోజు ఉదయాన్నే మా అమ్మగారు మా తలల మీద రేగు పళ్ళు పెట్టి కుంకుడురసంతో మాత్రమే తలస్నానం చేయించేవారు. (కుంకుడు రసం తో మాత్రమే పండగ అట్మాస్ఫియర్ వస్తుందని మా అమ్మగారి నమ్మకం) సగం ఎర్రపడ్డ కళ్ళతో బిక్కమొహం వేసుకుని, తర్వాత సాంబ్రాణి పొగతో తలారబెట్టించుకుని, ఉక్కిరి బిక్కిరై ఎలాగో తయారయ్యి గుడికి వెళ్ళే వాళ్ళం. ఆలయంలో పూజ అవగానే మోహినీదేవి విగ్రహాన్ని కాగడామల్లెలు, చేమంతి, గులాబీలు కట్టిన సింహాసనం మీద అమర్చేవారు. అలంకారం చేస్తున్నంతసేపూ సన్నాయి, డోలు మోగుతూనే ఉండేవి. ఎవరో దివిటీలు వెలిగించి పట్టుకునేవారు. నూనె లో తడిపిన దివిటీలు కాలుతున్న వాసన వెగటుగా ఉంటూనే ఒక ఫెస్టివ్ అట్మాస్ఫియర్ తీసుకువచ్చేది. దేవిని అలంకరించిన రధం ఊరేగింపుకి కదలగానే మేము కూడా ఇంటి ముఖం పట్టేవారం.

ఇంటికి చేరగానే మెట్లు మెట్లుగా అమర్చిన బొమ్మలకొలువు ను అపురూపంగా చూసుకుంటూ సాయంత్రం ఎవరిని పిలవాలో లిస్టు రాసుకునేవాళ్ళం. సాయంత్రం అయ్యేసరికి పట్టుపరికిణీలు, పట్టుచీరల రెపరెపలతో, అత్తరు, గంధం సువాసనలతో హాలంతా నిండిపోయేది. పిల్లలందరినీ వరసగా కూర్చోపెట్టి బంతి, చేమంతి, రేగిపళ్ళు, చిల్లరకాసులు కలిపిన భోగిపళ్ళు తలమీద పోసేవారు. అలాగే మూడురోజులు వేడుకలు జరిపేవారు. ఒక్కోసారి అనిపిస్తూ ఉంటుంది, ఇవన్నీ జీవితంలోని యాంత్రికతని, ఉదాసీనతని, రొటీన్‌ని తప్పించుకొనటానికి కల్పించిన అవకాశాలేమోనని. అంతేకాదు బంధువులు, స్నేహితులు సరదాగా కలిసి గడిపే సోషల్ గాదరింగ్స్ కూడా.

# శివోహం

- యేలూరిపాటి ఆంజనేయశర్మ

మఘా నక్షత్రం పౌర్ణమినాడుంటుంది కనుక ఇది మాఘమాసం. మఘ పితృదేవతాక నక్షత్రం. పితరులకధిపతి యముడు. ఆయన కాలబద్ధుడు. కాలుడు రుద్రాధీనుడు. రుద్రునికి ప్రీతికరమైన మాసం మాఘమాసం. మాఘబహుళ చదుర్దశే శివరాత్రి.

మనకొక సంవత్సరం దేవతలకొక రోజు అనుకుంటే వారి రోజు సంవత్సరాదితో మొదలవుతుంది. ఆషాఢం మిట్ట మధ్యాన్నం (ఎండలు), ఆశ్వయుజం సాయం సంధ్య. మార్గశిరం అర్ధరాత్రి (చలి). మాఘం తెల్లవారుఝాము. తెల్లవారుఝామున మనస్సు ప్రశాంతంగ వుంటుంది. ముఖ్యంగా అధ్యయనానికి మంచిది. "జ్ఞానమహేశ్వరాదిచ్ఛేత్" జ్ఞానం ఈశ్వరునినుండి పొందాలి. కనుకనే ఓం నమశ్శివాయతో విద్యారంభం. ఆ శివుని రాత్రి దేవతల తెల్లవారుఝామున రావటం విశేషం.

చతుర్భుజ చతుర్ముఖులను చకితుల్ని చేసిన మహా జ్యోతిర్లింగం ఆవిష్కరింపబడిన రోజు మహాశివరాత్రి. ఆద్యంతములు లేని మహాజ్యోతికి ప్రతీక మహార్లింగం. లింగము సగుణము నిర్గుణము కూడా కాదు, కానీ రెండూనూ. సగుణారాధననుండి నిర్గుణారాధనకు చేసే ప్రయాణంలో మధ్యస్థాయి లింగారాధన.

గరళాన్ని కంఠంలో ఉంచుకొన్న శివుని చల్లపరచడానికి అభిషేకాలంటారు. "అభిషేకప్రియహ శివహ". ఆయాకోరికలు తీరడానికి, ఆయాద్రవ్యాలతో, ఆయామంత్రాలను సంపుటిచేసి అభిషేకాలు చేసి ఫలాలనందుకోవటం లోకానుభవం. సద్యః ఫలితాలకై పుట్టమట్టినుండి పాదరసం, బంగారం వరకు అనేక పదార్థాలతో చేసిన లింగాలను అభిషేకించటం ఉంది. ఎక్కువగా అభిషేకాలందుకుంటున్న లింగం నర్మదాబాణం, గండకీశిల అని కూడా అంటారు.

త్రిగుణాతీతుడైన ఆ మూడుకన్నుల దేవునికి మూడాకుల దళం, మారేడుదళం ఇష్టం (మూడవకన్ను జ్ఞాననేత్రం). సూర్య, చంద్ర, అగ్ని ఈ మూడు ఆయన కన్నులు అని పురాణ వర్ణన. మన కన్నులు కనపడాలంటే పై మూడిటిలో ఏదో ఒకటి కావాలి (కరంటు - అగ్ని వికారమే). ఆ మూడు మన కర్మలను నిరంతరం చూసే కర్మసాక్షులు. అందుకే శివునాజ్ఞ లేందే చీమైనా కుట్టదంటారు. ఆయనకు తెలియకుండా ఏమీ జరగదని అర్థం.

విభూతి-దిగంబరత్వాలు ఆయన నిరాడంబరతకు నిదర్శనమైతే నాగాభరణ వ్యాఘ్ర చర్మాలు ఆయన శక్తికి నిదర్శనాలు. త్రిశూలం ఆయన ఆయుధం. మూడు ఎగిరే పట్టణాలు (Satellites) లోకాలను అల్లకల్లోలం చేస్తుంటే (వారికి వరం ఒకేసారి చావాలని) ఏక కక్ష్యలో ఉన్నప్పుడు అంతరిక్షంలో ఒకేసారి త్రిపుర ములను తుదముట్టించిన క్షిపణి ఆ త్రిశూలం. ఆయన త్రిపురారి. త్రిపురాంతకుడు.

ఆయన వాహనం, ధ్వజము కూడ వృషభమే. ఆర్ద్ర నక్షత్రం శివుడు. అది కోటి సూర్యులకాంతితో వెలిగిపోతోందని పరిశీలించిన శాస్త్రజ్ఞుల ఉవాచ. పునర్వసు అదితిదేవతాక నక్షత్రం. అదితి దేవమాత. జగన్మాత పార్వతియే. ఆర్ద్ర పునర్వసులు విడదీయరాని జంటగా పక్కపక్కనే ఉన్న నక్షత్రాలు. అర్ధనారీశ్వరులు. ఈ రెండు ఉన్నది మిధునంలో. దంపతుల జంట ఉమామహేశ్వరులే. ఆర్ద్రకు ముందున్న మృగశిర చంద్రదేవతాక నక్షత్రం. ఉదయించేటప్పుడు ముందు మృగశిర ఉదయించి తరువాత ఆర్ద్ర ఉదయిస్తుంది. ఆర్ద్ర ఉదయించాక దాని తలపై ఉంటుంది మృగశిర. అందుకే శివుడు చంద్రశేఖరుడు. వృషభం మిధునానికి పైన ఉంటుంది కనుక ఆయన వృష ధ్వజుడు.

అస్తమించేటప్పుడు ముందు వృషభం అస్తమించి తరువాత మిధునం అస్తమిస్తుంది. ఆ ముందు ఘట్టంలో ఈ మిధునం వృషభంపై ఉంటుంది. వృషభారూఢులు పార్వతీపరమేశ్వరులు. మిధునం ఉదయించగానే ధనస్సు అస్తమిస్తుంది. "మకర" కేతనుడైన పూ'విలు'కాడు రుద్ర నేత్రాగ్నికి కాలి బూడిదయ్యాడన్న కథ ఇదే.

వాయు తరంగాల్లో, సముద్రకెరటాల్లో, అగ్నికీలల్లో భూనభోంతరాళాల్లో ఎక్కడైనా ఓ క్రమం ఉంది, లయ ఉంది. లయబద్ధమైన విశ్వం కదలికల్లో లలితలాస్యం పార్వతి, ఔద్ధత్య తాండవం రుద్రుడు. వెరసి అర్ధనారీశ్వరతత్వమే అంతా నిండి ఉంది. నటరాజ స్వరూపమే అంతా. ప్రకృతిలో ఉన్నదంతా మనలోనూ ఉంది. ఆ విరాట్పురుషుని అంగాంగములను మన అంగాంగములతో సమైక్యం చెందించటమే "మహాన్యాసం". "నారుద్రోరుద్రమర్చయేత్" రుద్రుడు కానివాడు రుద్రుని అర్చించలేడు. దేహమే దేవాలయం, జీవుడే దేవుడు. అజ్ఞానమనే నిర్మాల్యాన్ని తొలగించి, జ్ఞానభావనతో, నేనే తాననే భావనతో పూజించాలి.

తానువేరు, దైవంవేరు కాదు. దేహం కూడ ఆయనదే కావాలి కనుక ఆయనలా విభూతి, రుద్రాక్షాది ధారణ, మహన్యాసమూను. "సోహం భావేనపూజయేత్" ఆయనే నేను అనే భావనతో పూజిస్తేనే, సః = అతడే, అహం = నేను, అనే భావనతోనే "శివోహం" శివుడను నేనే అనే సిద్ధి చిదానందరూపుడైన శివుడను నేనే శివుడను నేనే, "చిదానందరూపః శివోహం శివోహం".

..

PROVIDING SPECIALIZED PEDIATRIC PERSONAL CARE OF
INFANTS, CHILDREN AND ADOLESCENTS FOR OVER 25 YEARS

---

## DR.VIJAYA RADHAKRISHNA MD, FAAP

Board certified Pediatrician and Professor of Pediatrics an UMDNJ

Actively teaching medical, PA students and Pediatric Residents

Children with disorders including asthma, hyperactivity and attention deficits, and childhood nutrition, receive utmost care and counseling. Registered nurses offer telephone advice during office hours. We also provide prenatal counseling for expectant parents as well as advice on lactation by our certified nurses

***Dedicated & Experienced Associates***

Dr. LOVELY MATHEW
Dr. SHARADA GOWDA
DR. MEERA JOSHI
DR. MILAN KAPADIA
(Male Pediatrician)
DR. KALPANA REDDY KONDA

*Admission Privileges as Senior Pediatrician at Five Hospitals*

| | |
|---|---|
| New Brunswick: | RWJH and St. Peter's University Hospital |
| Edison: | John F. Kennedy Medical Center |
| Plainfield: | Muhlenberg regional Medical Center |
| Somerset: | Somerset Medical Center |

*We accept over 20 Health Care Insurance Plans*
*Two fully modern offices with state of the art diagnostic equipment and computers*

155 Stelton Road
Piscataway, NJ 08854
(732) 752-8442

172 Summerhill Road, Suite #4
East Brunswick, NJ 08816
(732) 390-7552

*Monday-Saturday (Day and Evening Hours)*
*Sunday: 9 AM – 12 Noon (Piscataway office only)*
*Separate waiting rooms for sick and well care*
*Best of all, we communicate in Indian Languages*

## పురాణాల్లో పిట్టకథలు: అందమంటే ఏమిటి?

-కాశీనాధుని రాధ

కాకి పిల్ల కాకికి ముద్దు అన్న సామెత అందరికీ తెలిసిందే. సాధారణంగా ఏజాతికి ఆజాతి అందం నచ్చుతుంది. ఒక జాతి వారికి సోగ ముక్కు అందం అయితే మరో జాతివారికి చట్టిముక్కు అందం. ఒకరికి బిరుసు జుత్తు అందం అయితే మరొకరికి పుల్లలాగుండే జుత్తు అందం. ఒకరికి పిల్లికళ్ళందమైతే మరొకరికి నల్ల కళ్ళందం. ఇలా ఎన్నైనా చెప్పుకు పోవచ్చు.

ఈ సీను రామాయణంలో కిష్కింధా పురంలో నిది. రావణసంహారానంతరం అయోధ్యకు వెళుతున్న రాముడు సుగ్రీవుని కోరికపై కిష్కింధలో జర్నీ బ్రేకు చేయడానికి నిర్ణయించాడు. కిష్కింధా పురవాసులైన వానరులకు రాముడు సీతా వియోగంతో వేదన పడటం, వెదకటం, తమ రాజు సహాయంతో రావణుణ్ని గెలిచి సీతను తేవటం..... ఈ సంగతులన్నీ తెలిసినవే .... అయితే రాజ్యంలో స్త్రీలంతా రాముడు ఇంత ప్రాయాస పడి తిరిగి సంపాదించుకున్న సీతాదేవి అందచందాలు ఎలాంటివో తెలుసుకోవాలని తహతహ లాడి పోతున్నారు.

మహారాణి తారాదేవి మందిరంలో సీతాదేవికి విందు ఏర్పాటు చేసి ఆడవాళ్ళందరినీ పిలిచారు. కిక్కిరిసిన హాలులో వీరంతా చేరి సీత రూపురేఖల గురించి, లావణ్యాతిశయం గురించి చర్చలు సాగించేస్తున్నారు. ఇంతలో అసలు ఘడియ రానే వచ్చింది. సీతాదేవి సభలోకి అడుగు పెట్టింది. అంతే ఒక్క సారి అతి నిశ్శబ్దం.. దాని తరవాత ఒక దీర్ఘనిస్వాస... ఏవిటో ఎంతెంతో ఊహించుకున్నాం .... ఇంత తోకైనా లేని ఈవిడకోసమా రాములవారింత తాపత్రయ పడింది... అని బుగ్గలు నొక్కుకున్నారా (వానర) నారీమణులు....

---

# TELUGU FINE ARTS SOCIETY

(A TAX EXEMPT & NOT FOR PROFIT CORPORATION : CORP. NO: 0100217288)
6, Lake Shore Drive, Parsippany, 07054, Phone : (973) 335-7671

తెలుగు కళా సమితి

## MEMBERSHIP APPLICATION FORM

From__________ To__________ (New/Renewal)
(Month/Year) (Month/Year)

MEMBER: (Dr./Mr./Mrs./Ms.) __________ Last Name __________ First Name

SPOUSE: (Dr./Mr./Mrs./Ms.) __________ Last Name __________ First Name

SPOUSE: (Dr./Mr./Mrs./Ms.) __________ Maiden Last Name __________ Maiden First Name

CHILDREN/ DATE OF BIRTH __________

ADDRESS: __________ Number Street Apt#
__________ City State/Zip code

PHONE: __________ Home (Member) __________ Office (Member)
__________ E-mail __________ Office Phone (Spouse)

OCCUPATION: __________ Member __________ Spouse

I do not have any obligation to publish my name / spouse's name / children's names / children's ages / date of birth / address / phone number / e-mail / my occupation / spouse's occupation in TFAS annual directory.
(PLEASE STRIKE OUT UNWANTED ITEMS)

SIGNATURE: __________ DATE: __________

MEMBERSHIP DUES: ( ) LIFE US $150 ( ) ANNUAL $35/YEAR
(CANADIAN MEMBERS ADD US $50 FOR LIFE AND US $10 FOR ANNUAL)

Please make check payable to Telugu Fine Arts Society and mail it along with duly completed application form to: TFAS, c/o, Rathnam Chaguturu, 3 Edith Court, Princeton Junction, NJ 08550.
Children of members automatically become members of TFAS Youth Association. Children above 18, working and living away from home should seek membership separately.

---

## MOVED?

Telugu Jyothi is sent on US Bulk Mail, which normally takes about 2-3 weeks before it reaches the addressee. **US Post Office do not redirect bulk mail.** When it is returned to us, it costs $ 0.75each time. **Please send us your new address every time you move promptly.**

Effective Date:
Name:
New Address: Street:
City, State, Zip:
Phone & E-Mail:
Old Address: Street:
City, State, Zip:

Mail to: TFAS c/o, Dr. Rathnam Chaguturu, 3 Edith Court, Princeton Junction, NJ 08550. Your cooperation is appreciated.

---


Vita-Lea®
The World's Best
Multivitamin-Mineral

Nutriferon® A powerful breakthrough in immune system science. The ONLY dietary supplement in the US created by the discoverer of interferon that naturally increases the production of interferon in the body.

www.shaklee.net/personalized
Call: 1-800-207-7063
E-mail: A1physique@yahoo.com

# GROVE DENTAL CARE

We Speak TELUGU

Cosmetic & Family Dentistry

**DR. SABITHA B SUNDARESH MDS, DDS**

**652 GROVE AVE**

**EDISON NJ 08820**

**(732)-549-6082**

*FILLINGS
*ROOT PLANING
*CROWNS & BRIDGES
*LAMINATES
*ROOT CANAL
*WHITE FILLINGS
*DENTURES
*WHITENING
* FLOURIDE TREATMENT
*EXTRACTIONS
*PARTIALS
*BONDING

We welcome you and your family to visit the state of the art office meet the doctor and the staff who <u>speak your language</u> and work with you to satisfy your dental needs and bring lasting smile

* Quality care
* Friendly & Family Atmosphere
* Emergencies seen the same day
* Seniors citizen discounts
* Most Insurances accepted
* Convenient Hours
* Saturday Appointments
* Late Evening Appointments

We are conveniently located in the heart of Edison, which is accessible by major parkway and near to metro park train station.




**Grove Dental Care**
**652 Grove Avenue**
**Edison NJ 08820**
**(732)-549-6082**

**Aravind Doshi, M.D.**
(Gujarati & Hindi)

**Aparna Chandrasekaran, M.D.**
(Tamil & Hindi)

INTERNAL MEDICINE/PRIMARY CARE PHYSICIAN

**PREVENTION IS BETTER THAN CURE**

*High Blood Pressure, Diabetes &
High Cholesterol are "Silent Killers"
*Tight Control will prevent Heart Attacks & Stroke

*Hospital affiliation with J.F.K. Medical Ctr.,
Muhlenberg Medical Ctr., St. Peters Hospital

*We accept Medicare, Medicaid &
most other Insurance Plans

**Office Hours:**
Mon to Fri 9:00am to 6:30pm
Saturday 10:00am to 3:00pm

**906 Oak Tree Rd. Suite J, South Plainfield, NJ 07080**
(Corner of Oak Tree Rd & Park Ave)

**Tel: 908-822-2277**

# పోతన భాగవతంలో సంగీత ధార - నాదోపాసన నిష్ఠిత తత్వం

(రెండవ భాగం)

- శాంతి శారదా పూర్ణ

సంగీతం వలన సిద్ధించే రసానందం శ్రుతి లయ సమ్మేళనం వలన , నాదకళా విన్యాసం వలన ప్రతీయమానమయే ఆనందానుభవం.

సాహిత్యం వలన సిద్ధించే రసానందం శబ్దార్థ శక్తుల ద్వారా ప్రతీయమాన మయే భావాల చర్వణం వలన ప్రాప్తించే అలౌకికానందం.

రసానంద స్థితి రెండిటిలోనూ ఉంది. రస స్థితి ద్రవ స్థితి . నాదం కానీ స్వరం కానీ సహజంగా ఆర్ద్ర బిందువులు. - -మనోహి సరస్వాన్ - అంటుంది వేదం. నిరంతర ద్రవ స్థితి మనసుది. సముద్రం వంటిదన్నమాట. సముద్రంమీద వాన పడ్డటుంటుంది సంగీతంవింటే. సాహిత్యం వడగళ్ళ వాన. సముద్రంలో పడి , కరిగి, నీరై ఏకం కావడంలో కాల యాపన ఉంటుంది. ఆలాపనలో కాలయాపన లేదు కానీ చిరంజీవత్వం సిద్ధించేది కేవల నాదోపాసన వలన. ఉత్తమ సాహిత్యంలో కాలయాపనున్నా రస సిద్ధి చిరంతరం. ఈ సంగీత సాహిత్య సంప్రదాయాలకి ఆకృతినీ , ప్రకృతినీ , ప్రవృత్తినీ ఏర్పరచిన వాడు పోతన.

నాద స్వరూపాన్నీ, సంగీత శాస్త్ర విషయాలనీ రసానందం గమ్యంగా , రమణం మార్గంగా, సౌందర్య జిజ్ఞాస ఆలంబనగా చెప్పిన తీరు ఈక్రింది సీస పద్యంలో చూడవచ్చు.

శ్రీమద్భాగవతం -2-188 బమ్మెర పోతన

సీ. సాంద్ర శరచ్చంద్ర చంద్రికా ధవళిత , విమల బృందావన వీధియందు
రాసకేళీ మహోల్లాసుఁడై యుత్ఫుల్ల, జలజాక్షుఁడొక నిశా సమయమునను
దనరారు మంద్ర మధ్యమ తారముల నింపు, దళుకొత్త రాగ భేదములఁ దనరి
దైవత ఋషభ గాంధార నిషాద పంచమ షడ్జ మధ్యమ స్వరము లోనిఁ

గళలు జాతులు మూర్ఛనల్ గలుగ వేణు
నాళ వివరాంగుళి న్యాస లాలనమున
మహిత గతిఁ బాడె నవ్యక్త మధురముగను
బంక జాక్షుండు దారువు లంకురింప .

పద్యారంభంలోనే చంద్రిక రాగ సూచితం.

స-రి-గ-మ-ప-ద-ని అన్న మూర్ఛన క్రమం కాకుండా ద-రి-గ-ని-ప-స-మ అన్న వరుస నిర్దేసించటం వలన చంద్రిక రాగ ఆరోహణ అవరోహణ క్రమం, వివరణ తో స్వర ప్రస్తార క్రమం ప్రస్ఫుటం.

మంద్ర- మధ్యమ- తారము లన్న పదముల ప్రయోగంతో సంగీత శాస్త్రవిషయమైన - త్రిస్థాయి - సూచన

సంగీత శాస్త్రంలో - కళ- లంటే సంగతులు. ఇవి తాళదశ ప్రాణాల్లో ఒకటి. ఈ కళలు ఏక, ద్వి, చతుష్క భేదంతో 1-2-4 అక్షరాల కాల పరిమితిని తెల్పుతాయి.

కళ అంటే అక్షర కాలంలో అత్యల్ప భాగం. దీన్ని సంగతి అని కూడా వ్యవహరిస్తారు.

జాతి - కాల ప్రాణానికి చెందింది. ఇది లఘువుకి మాత్రమే వర్తిస్తుంది. సంగీత శాస్త్ర తాళ ప్రకరణం ఈ విషయంగూర్చి దీర్ఘంగా చర్చిస్తుంది.

దీప్త-ఆయత-కరుణ-మృదు-మధ్యమ భేదంతో జాతులు ఐదు.

సంగీతజ్ఞుల ప్రకారం రాగాలాపనతో చెట్లు చిగురించడం సంగీత ప్రభావ సంప్రదాయం.

దారువులంకురింప అన్న ప్రయోగం హృద్యం.

యీనాటి మేళ కర్త రాగాలకి జన్య రాగాలుగా బాల చంద్రిక , ఉదయ రవి చంద్రిక , పూర్ణ చంద్రిక , రవి

చంద్రిక లు కనిపిస్తున్నాయి కానీ చంద్రిక పేరుతో యీనాటి పట్టికలో లేదు. పోతన కాలం నాటి శాస్త్రాలు ఆధారంగా యీచర్చ సాగించ వలసి ఉంటుంది.

ఈ శతాబ్దానికి చెందిన సంగీతజ్ఞుల పరిశోధనలు ఈ ' చంద్రిక ' రాగాన్నిగూర్చి విశేషాంశాలనవేకం తెలియ జేస్తున్నాయి. 72 మేళ కర్తల విభజన 16వ శతాబ్దానికి చెందిన వేంకటమఖి ఏర్పరచిన సంగీతశాస్త్ర నిర్ణయం.

శ్రీ మంగళం పల్లి బాలమురళీ కృష్ణ : చంద్రిక : ( స్వంత పుస్తకంలో - స్వ దస్తూరి - ప్రసంగాలలో )

9 వ మేళ కర్త " ధేనుక " నుండి వచ్చిన జన్య రాగం కావచ్చును.

మూర్చన : స గ1 మ1 ద1 ని2 స / స ని ద మ గ స

శ్రీ నాదముని పండితర్ : " సంగీత స్వర ప్రస్తార సంగ్రహం " ( 1906 ) అన్న గ్రంధంలో :

"చంద్రిక " - 18 వ. మేళ కర్త " హటకాంబరి " జన్యంగా ఒకచోట ,

మూర్చన : స రి1 గ2 మ1 ప ద1 స / స ద ప మ గ రి స

21వ. మేళ కర్త " కీరవాణి " జన్యంగా మరొకచోట,

మూర్చన : స రి2 గ1 మ2 ప ద1 ని2 స / స ని ద ప - గ రి స

66 వ. మేళ కర్త : ' చిత్రాంబరి ' జన్యంగా వేరొకచోట ,

మూర్చన : స గ2 మ2 ద2 ని2 స / స ని ద మ గ స

శ్రీ TA సంబంధ మూర్తి : తన సంగీత గ్రంథంలో :

23 . వ మేళకర్త ' గౌరీమనోహరి ' జన్యంగా నూ ,

మూర్చన : స గ1 మ1 ప ని2 స / స ద2 ప మ గ రి2 స

ప్రఖ్యాత శ్రీ T సాంబమూర్తి : SOUTH INDIAN MUSIC అన్న గ్రంథంలో

29 వ. మేళ కర్త ' శంకరా భరణం ' జన్యంగానూ ,

మూర్చన : ని ని స రి మ ప ని స / ని స ద మ ప ద ప మ రి ని స

శ్రీ సుబ్బా రావు : ' రాగనిధి ' అన్న గ్రంథంలో

14 వ. మేళ కర్త ' వకుళా భరణం ' జన్యంగా

మూర్చన : స రి1 గ2 మ1 ప ని1 స / స ని ప మ గ రి స --- వివరించారు.

పోతన గారి ' చంద్రిక' ని గూర్చి పరిశోధన సంగీత శాస్త్ర పరం గానూ , కవిత్వ సంప్రదాయ పరంగానూ సాగచవలసి ఉంది.

పోతన గారికి పూర్వం వచ్చిన అంటే 1వ శతాబ్దినాటి భరతుని నాట్య శాస్త్రం , 1130 ప్రాంతంనాటి అభిలషితార్థ చింతామణి , 1220- శార్‌ఙ్గదేవుని సంగీత రత్నాకరం , 1253 కాలానికి చెందిన జాయప సేనాని నృత్త రత్నావళి, గీత గోవిందం , 1250 -శారదా తనయుని శృంగార ప్రకాశం , 1500 నాటి భాను దత్తుని రస మంజరి మొదలైన వెన్నో స శాస్త్రీయ సిద్ధాంతాలతో నాద స్వరూపాన్ని మన కందజేసిన విషయం వాస్తవం.

వేద ధర్మాను సారంగా నాదానుభూతికి ఒక నిర్దిష్టమైన ఏర్పాటు చేసినది మాత్రం పోతనగారే. భాగవతంలో ప్రతీ పద్యం సంగీత సంప్రదాయఫలమైన నాదానందాన్ని మనల కందిస్తుంది. ఈ లక్షణం పోతన గారి జీవిత ధర్మంలోని భాగం. కాబట్టి " వేద కల్ప వృక్ష విగళితమై శుక ముఖ సుధాద్రవమున మొనసియున్న భాగవత పురాణ ఫల రసా స్వాదన పదవి గనుఁడు రసిక భావ విదులు. '.

' రాగ ప్రవాహం ' -English Index to Karnatic Music Ragas by MN Dandapani and Dr. DK Pattammal అన్న గ్రంథం లో ఉన్న కొన్ని ఆధారాలు ఈ విషయాలని తెలియ జేస్తున్నాయి.

నాదముని వ్రాసిన ' సంగీత స్వర ప్రస్తార సాగరం' 1914 లో ముద్రణ పొందింది. సంగీత ప్రపంచం లో దాదాపు 16 వ శతాబ్దం వరకు నిర్వచనాలు కనిపిస్తున్నాయి. వాడుకలో ఉన్నదన్న విషయం తెలిసినదే ! అయితే ఉదాహరణ కి " ప్రస్తారం " అన్న పద ప్రయోగ విషయం పరిశీలిస్తే 1686 లో మహారాష్ట్ర ప్రాంతానికి చెందిన శాహాజీ మహారాజు తన సంగీత గ్రంథంలో కన్నడ దేశానికి చెందిన సంగీతజ్ఞుడు పురందర దాసు గీతాలు ఆధారంగా చూపిన ఉదాహరణలే మొదటి లక్ష్యాలు. శహాజీ అభి ప్రాయాన్ననుసరించి మేళకర్తలు 20 . జన్యరాగాలతో కలిపి 114 రాగాలు. " చంద్రిక " రాగాన్ని పైన అనుకున్న ఆధారాల బట్టీ శుద్ధమధ్యమ రాగంగా మాత్రం మనం గ్రహించవచ్చు. పోతన గారు ఇచ్చిన " ద-రి-గ-ని-ప-స-మ " అన్న స్వరాల ఆధారంతో ప్రామాణికంగా తీసికొన్నా స్వరస్థానాలు నిర్ణయించటమెలాగో పరిశోధించవలసిందే !

ఉదయ రవి చంద్రిక : ఎంత నేర్చినా ఎంత జూచినా ఎంతవారలైన - అన్న త్యాగరాజుకీర్తన
శ్రీ పార్థ సారథే పాలితోస్మి - దీక్షితుల వారి కృతి
పలుకు తేనెలతల్లి పవళించెను- అన్నమాచార్యులవారు ( స్వర స్థానాలొకటిగా ఉండి ప్రస్తారాలు వేరుగా ఉన్న రాగం శుద్ధ ధన్యాసిలో శ్రీ నేదునూరి స్వర పరచిన సంకీర్తన)

పూర్ణ చంద్రిక : తెలిసి రామ చింతనతో నామము - త్యాగరాజు
శ్రీ రంగనాథం ఉపాస్మహే - దీక్షితార్

రవి చంద్రిక : మాకేల రా విచారము - త్యాగరాజుల వారు

బాల చంద్రిక : ప్రామాణిక మైన కీర్తనలు లభ్యం కావటం లేదు.

పోతన గారు ప్రస్తావంచిన స్వరాల క్రమం - ద- రి-గ-ని-ప-స-మ పరిశీలిద్దాం.

సామ వేదానుసారంగా స్వరములు ఏడయినాయి -" కృష్ట , ప్రథమ, ద్వితీయ, తృతీయ, చతుర్థ, మంద్ర, అతి స్వర్య" అనే పేర్లతో అవరోహణ క్రమంతో గుర్తింపు పొందినట్లు నారదీయ శిక్ష , పాణినీయం ఆధారంగా చెప్పవచ్చు. ప్రస్తుతం మన మధ్యనున్న సంగీత శాస్త్రం ప్రకారం " మ-గ-రి-స- ని-ద-ప " అన్న క్రమం వస్తుంది.

సామవేదానుసారం ఈ క్రమం " మధ్యమ గ్రామం " అన్న పేరుతో ప్రస్తావన పొందింది. షడ్జ గ్రామం, మధ్యమ గ్రామం ఆధారంతో ఆరోహణ, అవరోహణ క్రమం ఏర్పరిస్తే చంద్రిక రాగం శుద్ధ మధ్యమ రాగాల పట్టిక లేదా పూర్వ మేళ కర్త రాగాల పట్టిక లో చేరుతుంది.

పోతనకి పూర్వం వచ్చిన కొన్ని సంగీత శాస్త్ర గ్రంథాలు :

భరతుని నాట్య శాస్త్రం , దత్తిలుని దత్తిలం, మతంగుని బృహద్దేశి, నారదుని సంగీత మకరందం, పార్శ్వ దేవుని సంగీత సమయ సారం, శార్జ్ఞ దేవుని సంగీత రత్నాకరం, పాల్కురికి సోమనాథుని పండితారాధ్య చరిత్ర.

పోతన కాలంవాడవునో కాదో అన్నమాచార్యులవారి కాల నిర్ణయం ఇంకా పరిశోధన జరగాలి.

పోతన తరువాత వచ్చిన కొన్ని గ్రంథాలు: రామామాత్యుని స్వర మేళ కలానిధి, సోమనాథుని రాగవిబోధ, వేంకట మఖి చతుర్దండి ప్రకాశిక, సంగీతసార సంగ్రహం.

పోతన కాలాన్ని చాగంటి శేషయ్య గారు-1450: 1510 ; అనుమల సుబ్రహ్మణ్య శాస్త్రి 1410-1470 ; నిడదవోలు వెంకట్రావు 1400-1470 ; కొర్రపాటి శ్రీరామ్మూర్తి భాగవతరచన 1476 అని పేర్కొన్నారు.

పోతనగారివి మరి కొన్ని ఉదాహరణలు :

2. " రావే సుందరి యేమె బోటి వినవే ! రాజీవ నేత్రుండు బృం
దావీధిం దగ వేణు వూదుచు లసత్సవ్యన తాస్యంబుతో
భ్రూవిన్యాసము లంగులీ క్రమములుం బొల్పార షడ్జంబుగా
గావించెన్ నటు భంగి బ్రహ్మమగు తద్గాంధర్వ సంగీతమున్ "

3. కృష్ణ ముఖ వేణు రవామృత ధార సోకినన్ మేనులు మేతలున్ మరచి.........

4. సరస గాన వివేక విహీన జాతులయిన
అడవిలోని మృగములు కూడ బహుమానము సేసె కృతార్థ చిత్తలై.......
శిశుర్వేత్తి పశుర్వేత్తి వేత్తి గాన రసం ఫణిః - అని కదా ఆర్య వాక్కు.

5. " మౌళి పింఛము గంఠ దామమున మెఱయ
విలసిత గ్రామముగ నొక్కవేణువందు
బ్రహ్మ గాంధర్వ గీతంబు పరగ జేసె
చతుర నట మూర్తి గోపాల చక్రవర్తి "

కటువయిన కషాయ శబ్దాలు తక్క స్వతో రంజనం గల ధ్వనులు శబ్దాలు " స్వరాలు ".
సంగీత శాస్త్రంలోని " సరిగమపదని " ప్రకృతిలోని ధ్వనులకి స్వర సంకేతాలు.
సప్త స్వర గృహ వీధుల నుండి అంటే నాభీ హృత్కంఠ రస నాసాదుల నుండి అంటే మామూలు భాషలో మన నోటి నుంచి వచ్చే కోలాహలం , కలకలం తాలూకు చప్పుళ్ళ అతి చిన్నవైన తునకలు" స్వరాలు ".
పూర్వులు సంగీత శాస్త్రజ్ఞులు స్వరాలకి ధ్వని నిర్ణయం , వర్ణ నిర్ణయం, వాసన నిర్ణయం చేసేరు.

శ్లో : ధ్వని : మయూర శ్చాతక శ్చాగః క్రౌంచ కోకిల వాజినః
గజశ్చ సప్త షడ్జాదీన్ స్వరాంశో చ్చారయత్వమీ. - సంగీత నారాయణం

నెమలి కేక, చాతక ధ్వని, మేక అరుపు, కొంగ కూతలు, కోకిల కల నాదాలు, గుఱ్ఱపు సకిలింపులు, ఏనుగు ఘీంకారాలు ప్రకృతిలోని ఈ ధ్వనులే మన అంతరంగం లోని నాదాలకి స్వర ప్రతీకలు. మనమెరిగిన చప్పుళ్ళ అత్యల్ప తునకలు. బృందావన వీధులు ప్రతిధ్వనించేదీ నాద శకలాలతోనే!

శ్లో : వర్ణం : పద్మాభః పింగల స్వర్ణో వరకుంద ప్రభప్సితం
పీతః కర్పూర ఇత్యేతే స్వరాణాం వర్ణ నిర్ణయః . - నారదీయం

" శారద నీరదేందు ఘనసార పటీర మరాళ మల్లికాహార " ఎఱ్ఱ తామర , నెమలి రంగు, తెలుపు,,పసుపు, ధూసర ...........పోతన గారి మనో వీధులు వెలిగిందీ వర్ణాలతోనే !

శ్లో : వాసన : చూత ఖర్జూర కదళీ జంభీరా దాడిమీ తథా
ద్రాక్ష పున్నాగ వృక్షశ్చ షడ్జాదీనాం ప్రకీర్తితాః

పోతన గారి నాభీ హృత్కంఠ రస నాసాదుల చక్కని రాజ మార్గాన వినిర్గతమైన నాదానందానుభూతికి సామ వాఙ్మయ రహస్య స్రవంతికి ప్రతీక శ్రీమద్భాగవతం అన్నదిందుకే !

******************************************

## Dr. Bala Jonnalagadda, M.D., F.A.A.P

(Female Doctor)

**Experienced Board Certified Pediatrician**



***Friendly, Caring Service for Newborns, infants, Children, and Adolescents***

Services Include:

*Free Prenatal Consult* *Well Visits* *Immunizations* *Sick Visits*
*School Physicals* *Sports Physicals* *Travel Vaccines*

*DAY, EVENING, & SATURDAY APPOINTMENT AVAILABLE*
*WALK-INS WELCOME, 24-HOUR EMERGENCY COVERAGE*
*MOST INSURANCE PLANS/HMO/MEDICAID ACCEPTED*

**Location :** 330 Livingston Avenue, New Brunswick, NJ 08901
**Phone:** (732) 545-9878
**AMPLE PARKING AVAILABLE**



## Asalatha "Asha" Vikuntam

Realtor Associate



**Community Expert**

**2005 Member of Mercer County Board of Realtors**

**Cranbury Resident since 1999**

**Marketing Specialist**

Century 21

**Abrams, Hutchinson & Associates**
**10 Schalks Crossing Road**
**Plainsboro, NJ 08536**
**609-750-7300**
**Cell Phone 732-470-4717**

# QUALITY DENTAL CARE

**Gentle Dental Care In A State Of The Art Facility**



**Our Services Include**

Preventive Care for Children and all age groups
Fillings
Non-surgical gum Treatment
Dentures
Root canal Treatment
Crowns
Implant Restorations

**We accept most Dental Insurances**
**Emergencies seen promptly**
Convenient Hours
Affordable Fee

We welcome you to visit our office, meet our friendly staff and doctor who speak your language.

Asha Mandalapu, DMD
3197, Rt 22 East
Branchburg, NJ 08876.
(908) 243 0500

AMERICAN EXPRESS
Travel Services
Representative

# *Shanthi Travel, Inc,*

*194 DIAMOND BRIDGE AVE., HAWTHORNE, NEW JERSEY 07506*
*973-423-4444*
*Fax: 973-423-4459*

**Shanthitravel@yahoo.com**

SATYAM SRIKONDA, PRESIDENT

**Authorized Ticket Agent for All Major Airlines to India, Europe, Asia and anywhere worldwide.**

Full Service Cruise, Tours & Travel Service Office Part of American Express Travel Network of 1700 Travel Offices worldwide offering personalized attention

* Professional planning from beginning to end
- FEE-FREE AMERICAN EXPRESS TRAVELERS CHEQUES
- Comes with free passport and credit card replacement Assistance.
  Ask us about additional Benefits and special prices available for booking tours and cruises for American Expresss Cardholders.
  Experienced Travel Counselors to plan, assist and Help for Group Travel for Families,Reunions and Continuting Education Programs.

Hours: Monday-Friday – 10 AM – 5 PM
Saturday -- 10 AM – 12 Noon
FOR EMERGENCIES PLEASE CALL:
973-423-4444 ANY TIME.